


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com


## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 25 డిసెంబర్ 2025 | 16 పేజీలు


## క్రిస్మస్ వేడుకలకు
# చర్చిలు సిద్ధం

- విద్యుత్ దీపాలతో అలంకరణ..
- క్రిస్మస్ సంబరాలకు సిద్ధమైన క్రైస్తవులు.
- నేడే క్రిస్మస్ పర్వదినం



**సూర్య మెట్‌పల్లి:-**
యేసు క్రీస్తు జన్మదినం సందర్భంగా క్రైస్తవులు జరుపుకునే పండుగ క్రిస్మస్. ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ ఇది. క్రైస్తవులు ఈ పండగను ఎంతో పవిత్రంగా భావిస్తారు. యేసుక్రీస్తు జన్మించి రెండు వేల సంవత్సరాలు దాటిన ఆయన కరుణమయునిగా, దయమయునిగా ఆయన క్రైస్తవుల ఆరాధనలు అందుకుంటున్నాడు. డిసెంబర్ మొదటి వారం నుండే క్రైస్తవుల గృహాల్లో చర్చిలలో క్రిస్మస్ సందడి నెలకొంటుంది. ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 25న క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకునే ఏసుక్రీస్తు పుట్టిన రోజు పండగ క్రిస్మస్ వేడుకలను జరుపుకునేందుకు కోరుట్ల, (మిగతా 2లో)

## ప్రజా సమస్యల ప్రస్తావనలో
# "సూర్య" కృషి అభినందనీయం


- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

2లో

## ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా "సూర్య"

- సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ఇన్చార్జి బోనాల వెంకటేష్
- సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**సూర్య కరీంనగర్**




# ఆయిల్ పామ్ అన్ని కాలాలకు అనుకూలం..

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సూర్య బోయినపల్లి**

3లో






# రైతులు సంఘటితంగా మారాలి

- మాజీ గవర్నర్ మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ
- వైభవంగా కిసాన్ గ్రామీణ మేళా ప్రారంభం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రైతులు సంఘటితంగా మారాలని సంఘటితంగా మార్పు ద్వారానే వారి ఉత్పత్తులను వారు వస్తు మార్పిడి చేసి అధిక ధరలకు అమ్ముకునే అవకాశం ఉంటుందని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో బుధవారం మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కిసాన్ గ్రామీణ మేళాను ప్రారంభం చేసారు. వారిని ఈ సందర్భంగా డప్పు, చప్పట్లతో మేళా తాళలతో ఆహ్వానం పలికారు. కిసాన్ గ్రామీణ మేళా ప్రారంభం చేయడంతో పాటు అనేక యంత్రాలు, సీడ్స్, డైరీ, ఆర్గానిక్ స్టోర్స్‌ను కూడా వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు (మిగతా 2లో)



### ప్రజా సమస్యల ప్రస్తావనలో

# "సూర్య" కృషి అభినందనీయం

## - జిల్లా కలెక్టర్ పమేల సత్పతి


## ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా " సూర్య "

### - సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ఇన్చార్జి బోనాల వెంకటేష్

### - సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**సూర్య కరీంనగర్**

పరిశోదాత్మక వార్తలు రాయడమే కాకుండా, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో సూర్య దినపత్రిక చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఆమె సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ, వాటి పరిష్కారానికి తమ పత్రికల ద్వారా అధికారులకు ప్రభుత్వానికి తెలియజేయాలని అన్నారు. గ్రామాల్లో కానీ పట్టణాల్లో కానీ ఉన్నటువంటి సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తేవడంలో పత్రికలు ముందుండాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ పత్రికా రంగంలో సూర్య దినపత్రిక నూతన వరవడికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని, ఇదే రీతిన పనిచేస్తూ ఈ రంగంలో అగ్రగామిగా ఉండాలని ఆమే ఆకాంక్షించారు. సూర్య రూపొందించిన



క్యాలెండర్ సైతం బాగుందని ఆమె ప్రశంసించారు. అనంతరం సూర్య ఉమ్మడి జిల్లా ప్రతినిధి బోనాల వెంకటేష్ మాట్లాడుతూ.... సమాజానికి ప్రయోజనం కలిగించే వార్తలు ఇవ్వడమే కాకుండా పరిశోదాత్మక వార్తలు రాసి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా సూర్య నిలుస్తుందని అన్నారు. పత్రికా రంగంలో సూర్య దిన పత్రిక పాఠకులకు ప్రజలకు మంచి వార్తలనందిస్తూ సమాజ ప్రయోజనాన్ని కలిగించడంలో తమ వంతు పాత్రను సమర్ధవంతంగా పోషిస్తుందని అన్నారు. పాఠకులు ఇచ్చిన ప్రోత్సాహంతో నూతన సంవత్సరంలో మరిన్ని పరిశోదాత్మక వార్తలు, సమాజానికి ఉపయోగపడే వార్తలు వేగంగా అందించడంలో మరింత కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్సి ఇన్చార్జి పరాంకుశం కిరణ్ కుమార్, డెస్క్ ఇంచార్జి జనార్ధన్, విలేకరులు ఎండి రజాక్, టీ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సంఘటితంగా మారాలి

(మొదటి పేజి తరువాయి)

మాట్లాడుతూ రైతులు తమ భూములను భూసార పరిచయం చేసుకొని తగిన మోతాదులో ఎరువులు వాడటం వలన అధిక పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు కొత్త కొత్త ఆవిష్కరణ రైతులు అందుబాటులో తీసుకురావాలని అలాగే అధిక ఉత్పత్తి సాధించే వంగడాలను కూడా రైతులు సాగుబాటు చేసుకోవడం వల్ల అధిక లాభాలు లాభాలు గడిచే అవకాశం ఉంటుందని తెలిపారు గ్రామీణ ప్రజలు ఇప్పటికీ కూడా చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని దాని కారణంగానే పట్టణీకరణ నగరికరణ జరుగుతుందని గ్రామ గ్రామాలు కూడా స్వావలమ్మన కేంద్రాలుగా మారాలని అప్పుడే దేశ ఆర్థిక స్థితి కూడా మెరుగవుతుందని తెలిపారు, కిసాన్ జాగరణ అధ్యక్షులు ఈ కిసాన్ గ్రామీణ మేళా నిర్వాహకులు పొలసాని సుగుణాకర్ రావు మాట్లా డుతూ గ్రామీణ ప్రజల ఆర్థిక సామాజిక పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతుందని అభివృద్ధి పొలాలు గ్రామ ప్రజలకు అందటం లేదని దాని మూలంగా యువత వ్యవసాయ రంగం వైపు ఇతర చేతివృత్తుల పైపు మరలకుండా ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల వైపు నగరాలు పట్టణాలకు వలసలు వెళ్తున్నారని ఈ పరిణామం రాబోయే రోజుల్లో దుష్పరిమానాలకు దారితీస్తుంది అని తెలిపారు.గ్రామీణ ప్రజల ఆర్థిక సామాజిక, ముఖ్యంగా రైతుల యొక్క ఆర్థిక పరిస్థితి మెరుగుకై వారిని చైతన్యపరచుటకై కిసాన్ జాగారం 2022 23 ఈ సంవత్సరం 25 లో కూడా ఈ కిసాన్ గ్రామీణ మేళాలను వైభవంగా నిర్వహిస్తున్నారూ నూతన శాస్త్ర సాంకేతిక అభివృద్ధిని అలాగే అధిక ఉత్పత్తి చేసే విత్తనాలు నూతన పద్ధతులు ద్వారా అధిక పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని ఆ అధిక పంటలు పండించుకునేందుకు రైతులు చైతన్యపరిచే లక్ష్యమే కిసాన్ గ్రామీణ మేళా అని తెలిపారు గ్రామీణ ప్రజల ముఖ్యంగా యువకులు వ్యవసాయం పట్ల ఆసక్తి చూపటం లేదని దానివల్ల వ్యవసాయ రంగము తీవ్రంగా నష్టపోతుందని యువత కూడా వ్యవసాయ రంగం వైపు ఆకస్థితుల ఏవిధంగా జాగ్రత్తపరచడమే ఈ కిసాన్ గ్రామీణ మేళా లక్షణం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మేజర్ డాక్టర్ రాజేశ్వర రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం కొరకు కిసాన్ గ్రామీణ మేళా నిర్వహించడం ఎంతో ఆర్హ నియమని తెలిపారు మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాన్ని కూడా లాభదాయకంగా మార్చాలని ప్రయత్నం ఈ కిసాన్ గ్రామీణ మేలని ఇలాంటి




గ్రామీణ మేళాలు రైతులను చైతన్య పరిచే కార్యక్రమాలు మరిన్ని జరపవలసిన అవసరం ఉందని తెలిపారు. కరీంనగర్ డైరీ చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ కరీంనగర్ డైరీ 12000 సభ్యత్వంతో ప్రారంభమై ఈరోజు లక్షకు పైగా సభ్యులతో తెలంగాణలోనే అత్యధిక పాలు పాల ఉత్పత్తులు వ్యాపారం చేస్తే సంస్థగా ఎదిగింది అని తెలిపారు.రైతులకు, పశు పోషణను ప్రోత్సహించాలని ఉద్దేశంతో కిసాన్ గ్రామీణ మేళాను నిర్వహిస్తున్నారని ఇలాంటి మేళాలు ఇంకా ఎన్నో నిర్వహించి మరి రైతులతో పాటుగా చేపల పెంపకం గొర్రెల పెంపకం డైరీ రైతులను ప్రోత్సహించవలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేకమంది రైతు నాయకులు ఎంపీ ఓ అధ్యక్షులు పిఏసిఎస్ అధ్యక్షులు వివిధ సంఘాల అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు రైతులను జాగ్రత్తగా అనేక రకాల స్టాల్స్ ను ఏర్పాటు చేశారు.






# క్రిస్మస్ వేడుకలకు చర్చిలు సిద్ధం

(మొదటి పేజి తరువాయి)

మెట్పల్లి డివిజన్ పరిధిలోని క్రైస్తవులు సిద్ధమయ్యారు డివిజన్ కేంద్రంలోని సి ఎస్ ఐ, బేతనీయ ప్రార్థన మందిరం, గ్లోరియస్, కృప ప్రార్థన మందిరం, బేతేలు ప్రార్థన మందిరం, క్రైస్ట్ చర్చ్, జీసస్ లైట్స్ చర్చ్ లతో పాటు కోరుట్ల, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లోని చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. క్రిస్మస్ ట్రీ లు, నక్షత్రాలు (స్టార్స్) ఏర్పాటు చేయడంతో చూపరులను ఆకట్టుకుంటున్నాయి. క్రైస్తవుల్లో ప్రతి ఇంటి ఎదుట స్టార్ లను క్రిస్మస్ ట్రీ లను ఏర్పాటు చేసుకున్నారు. మెట్పల్లి, కోరుట్ల డివిజన్ పరిధిలోని పలు చర్చిలలో 24 తేదీ అర్ధరాత్రి నుండే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. డిసెంబర్ 25వ తేదీన చర్చిలలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసే పండుగను సంబరంగా జరుపుకుంటారు. ఈ వేడుకలు నవంబర్ 25 తేదీ నుండి మొదలై డిసెంబర్ 25 తేదీ క్రిస్మస్ పండుగను నిర్వహించుకుని 30, 31 తేదీలలో ఉపవాస కూడికలు నిర్వహించి జనవరి ఒకటవ తేదీ నూతన సంవత్సర వేడుకలతో ముగుస్తాయని. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటూన్నామని. క్రైస్ట్ చర్చ్ పాస్టర్, క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షుడు.సామ్యూల్ నాయక్, కోరుట్ల నియోజకవర్గ క్రిస్టియన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొద్దూరి సతీష్ కుమార్, ఇబ్రహీంపట్నం చర్చ్ పాస్టర్ ఆర్. గిద్యోన్, మల్లాపూర్ పాస్టర్ యోహాను తెలిపారు.

### నెల నుండే క్యారల్స్ సందడి..

ప్రతీ సంవత్సరం క్రైస్తవులు నవంబర్ 25 వ తేదీ నుండి డిసెంబర్ చివరి వారం వరకు ప్రతి ఇంటికి తిరుగుతూ పిల్లలకు బహుమతులు,చాకోలెట్స్ పంచుతూ క్యారాల్స్ నిర్వహిస్తారు.ఇది ఆనవాయితీగా వస్తోంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా క్రైస్తవులు డిసెంబర్ మొదటి వారం నుండి కేరళ నిర్వహిస్తూ ఇంటింటికి తిరుగుతూ చిన్నారులకు బహుమతులు అందజేస్తున్నారు.ప్రతి ఇంటిలో విందులో ఏర్పాటు చేసుకుంటూ క్రిస్మస్ ఆనందాన్ని వెలిబుచ్చుకుంటున్నారు.


### - క్రిస్మస్ ట్రీ, కేక్స్, స్టార్స్ కు డిమాండ్

క్రీస్తు పుట్టుకను సూచించే నక్షత్ర నమూనాను పండుగకు ముందునుండే క్రైస్తవులు ఇంటి పై ఏర్పాటు చేసుకుంటారు. చర్చిలో కూడా బారి స్టార్ లు, క్రిస్మస్ ట్రీ, పశువుల పాక తో పాటు వివిధ అలంకారములతో చర్చిలను అందంగా తీర్చిదిద్దుతారు. ఈ నేపథ్యంలో మార్కెట్లో క్రిస్మస్ ట్రీ, క్రిస్మస్ స్టార్స్, శాంతాక్లాస్ డ్రెస్ లకు డిమాండ్ పెరిగింది. బేకరీలు కూడా క్రిస్మస్ కేక్ ల కోసం పెద్ద ఎత్తున ఆర్డర్లు స్వీకరించినట్లు తెలిపారు.

# బ్లూ కోల్ట్స్ పోలీసులపై దాడి.

## - హెూంగార్డ్కు గాయాలు - ప్రభుత్వ ట్యాబ్ ధ్వంసం.

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రంలో మంగళవారం రాత్రి పోలీసులపై దాడి ఘటన కలకలం రేపింది. బ్లూ కోల్ట్స్ విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ విజేందర్, హెూంగార్డ్ రఘురామరాజు డయల్%-%100 కాల్కు స్పందించి వివాదాన్ని పరిష్కరించిన అనంతరం తిరిగి వెళ్తున్న క్రమంలో బస్టాండ్ సమీపంలో దంపతుల మధ్య జరుగుతున్న గొడవను గమనించారు. పరిస్థితిని అదుపులోకి తీసుకొనేందుకు, ఘటన వివరాలను నమోదు చేయాలనే ఉద్దేశంతో హెూంగార్డ్ రఘురామరాజు ప్రభుత్వ ట్యాబ్ ద్వారా వీడియో చిత్రీకరించేందుకు ప్రయత్నించారు. అయితే దీనికి ఆగ్రహం చెందిన భర్త సందెబోయిన సతీశ్ అకస్మాత్తుగా కర్రతో హెూంగార్డ్పై దాడి చేశాడు. ఈ దాడిలో హెూంగార్డ్కు తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆయన అక్కడికక్కడే కుప్పకూలారు. దాడి సమయంలో ప్రభుత్వానికి చెందిన ట్యాబ్ పూర్తిగా ధ్వంసమైంది. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకుని బాధితుడిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిపై చట్టపరమైన చర్యలు చేపట్టుతూ దర్యాప్తు కొనసాగిస్తున్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బందిపై దాడులు సహించబోమని, ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# విషప్రయోగం తో కోళ్లు మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో విష ప్రయోగంతో 30 కోళ్లు మృతి చెందాయి. స్థానిక రైతు గూడెపు బాపు కు చెందిన కోళ్ల పై స్థానికులు విషప్రయోగం చేశారు. సుమారు రూ.20 వేలకు పైగా నష్టం వాటిల్లింది. స్థానికులు విషప్రయోగం చేసారని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
గురువారం 25 డిసెంబర్ 2025



# ఆయిల్ పామ్ అన్ని కాలాలకు అనుకూలం..

**- మెరుగైన దిగుబడి.. అధిక ఆదాయం.. - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్..**

**- బోయినపల్లిలో ఆయిల్ పామ్ సాగు పై అవగాహన కార్యక్రమం.. - సాగు ముందుకు వచ్చిన రైతులు..**

**.సూర్య, బోయినపల్లి..**

ఆయిల్ పామ్ సాగు అన్ని కాలాలకు అనుకూలంగా ఉంటుదని, నాలుగో ఏడాది నుంచి అధిక దిగుబడి.. ఆదాయం వస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పై రైతులకు ఉద్యానవన, వ్యవసాయ, సహకార శాఖ ఆద్వర్యంలో బోయినపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా ఆ మండలానికి చెందిన రైతులు తాము ఆయిల్ పామ్ సాగు చేసిన విధానం, పంట ఉత్పత్తి, ఆదాయం, అంతర పంటల సాగు పై తెలియజేసారు. ఆయిల్ పామ్ మొక్కలకు సబ్సిడీ పై ఇచ్చారని, అంతర పంటల సాగు, ఎరువులు, మొక్కల యాజమాన్యానికి ప్రతి ఏడాది డబ్బులు అందించారని వివరించారు .అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. దేశం ప్రతి ఏడాది విదేశాల నుంచి నూనె దిగుమతి చేసుకుంటుందని తెలిపారు. ఆ దిగుమతుల భారం తగ్గించేందుకు, ఆయిల్ పామ్‌లో స్వయం




సంవృద్ధి సాధించేందుకు ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. జిల్లాలోనే ఆయిల్ పామ్ మొక్కల నర్సరీ ఉందని, ప్రభుత్వం ఒక్క మొక్కకు రూ.193 సబ్సిడీ ఇస్తుందని, రైతులు ఒక్కో మొక్కకు కేవలం రూ.20 చెల్లిస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు సబ్సిడీ పై ఇస్తుందని వివరించారు. ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ఎక్కువ మంది కూలీలు అవసరం లేదని, నిర్వహణ ఖర్చు చాలా తక్కువ అని తెలిపారు. నాలుగో ఏడాది నుంచి దిగుబడి మొదలు అవుతుందని, ప్రస్తుతం ఒక్క టన్నుకు రూ.19 వేలు ఉందని, పంట ఉత్పత్తి విక్రయించేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, సిద్ధిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉందని వెల్లడించారు. మిగితా అన్ని పంటలతో పోలిస్తే దీని సాగుతో ఎన్నో లాబాలు ఉన్నాయని, అటవీ జంతువుల బాధ ఉండదని, ఇతర పర్యావరణ సమస్యలతో ఎలాంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. అంతర పంటలుగా కూరగాయలు, ఇతర పంటలు సాగు చేసుకోవచ్చని తెలిపారు. సాగు చేసేందుకు ఆసక్తి ఉన్న రైతులను ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సందర్శనకు తీసుకువెళ్తామని పేర్కొన్నారు.

**- సాగుకు ముందుకు..**

అవగాహన సదస్సు ముగిసిన వెంటనే పలువురు రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ముందుకు వచ్చారు. వారు ఎన్ని ఎకరాల్లో సాగు చేస్తామో వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్బంగా ఆ రైతులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. రైతులు మండలంలో సాగు చేసిన వారి నుంచి స్ఫూర్తి పొంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి శరత్ బాబు, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, తహసిల్దార్ నారాయణరెడ్డి, సర్పంచ్ నల్ల మోహన్, రైతులు పాల్గొన్నారు.

# భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలి

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- రుద్రంగి లక్ష్మినరసింహ స్వామి, బుగ్గ రాజరాజేశ్వర స్వామి నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్**

**సూర్య, రుద్రంగి**

రుద్రంగి లక్ష్మినరసింహ స్వామి, బుగ్గ రాజరాజేశ్వర స్వామి నూతన పాలకవర్గ సభ్యులు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం రుద్రంగి మండల కేంద్రంలోని లక్ష్మినరసింహ స్వామి, బుగ్గ రాజ





రాజేశ్వర స్వామి నూతన అధ్యక్షులు, పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై లక్ష్మినరసింహ స్వామి, బుగ్గ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. లక్ష్మినరసింహ స్వామి ఆలయ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పల్లికొండ రెడ్డి, పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామి వారిని దర్శించుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం, దాతాల సహకారంతో ఆలయ అభివృద్ధి చేపట్టాలన్నారు. ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. రెండు ఆలయాలను ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దేల నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి నారాయణ, ఉపసర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, వార్డు సభ్యులతో పాటు నాయకులు, ఆలయ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుడికి చెల్మెడ పరామర్శ

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణానికి చెందిన మంత సందీప్ తండ్రి మంత కనకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను బుధవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, పట్టణ కార్యదర్శి కందుల క్రాంతికుమార్, మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్, నిమ్మశెట్టి విజయ్, జోగిని శంకర్ తదితరులు ఉన్నారు.



## బిజెపిలో చేరిన బూరుగుపల్లి సర్పంచ్

**- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బండి సంజయ్ కుమార్**

**సూర్య, బోయిన్పల్లి**



మండలం బూరుగుపల్లి గ్రామ నూతన సర్పంచ్ పెంచల సౌమ్య కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరగా బండి సంజయ్ కుమార్ బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామా అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు ఎడపల్లి పరుశురామ్, స్థంబంపల్లి గ్రామ సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్, మాజి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, సినీయర్ నాయకులు క్యాతం తిరుపతిరెడ్డి, జువ్వెత్తుల శ్రీనివాస్ రెడ్డి, అన్నెమళ్ల మోహన్ బాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినియోగదారులకు ప్రశ్నించే హక్కు కలదు

**- జాయింట్ కలెక్టర్ గడ్డం నగేష్**

**సూర్య, సిరిసిల్ల టౌన్**



జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జాయింట్ కలెక్టర్ గడ్డం నగేష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో రెవిన్యూ డివిజినల్ అధికారి,జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా పౌర సరఫరాల సంస్థ,జిల్లా వైద్య అధికారి,ఫుడ్ ఇన్స్పెక్టర్,జిల్లా రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.ఈ జైంట్ కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ వినియోగదారులకు ప్రశ్నించే హక్కు కలదని,వస్తువును కొనుగోలు చేసినప్పుడు రశీదు పొందాలని సూచించారు.జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా త్వరితగతిన, సమర్ధవంతంగా కేసుల పరిష్కారంపై చౌక ధరల డీలర్లకు,ఎల్ పిజి గ్యాస్ ఏజెన్సీ,పెట్రోల్ పంపు యజమానులకు పలు సూచనలు చేస్తూ అవగాహన కల్పించారు.

## ధాన్యం కొనుగోలు కమిషన్ చెక్కులు పంపిణీ

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్**

**సూర్య, సిరిసిల్ల టౌన్**



జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసిన ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ బాధ్యులకు కమీషన్ చెక్కులను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ గరీమ అగ్రవాల్ పంపిణీ చేశారు.జిల్లాలో ఐకేపీ మెప్మా,పీఏసీఎస్,డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఖరీఫ్ 2023-24 సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన 30శాతం కమీషన్ రూ.1,90,73,487లను, రబీ సీజన్ 2023-24లో 2,62,446 మెట్రిక్ టన్నుల ధాన్యం 100 శాతం కమిషన్ రూ.7,86,91,920 విలువైన చెక్కులను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్,అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పంపిణీ చేశారు.మొత్తం రూ.9 కోట్ల 77 లక్షలకు పైగా విలువైనవి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్,డీఎం రజిత,డీసీఓ రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్,అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్, డీసీఎంఎస్ ఇంచార్జి శ్రీనివాస్,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న బాధితునికి ఆర్థిక సహాయం

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని మల్కపేట గ్రామానికి చెందిన కర్రోళ్ల నర్సయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్లోని హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ప్రముఖ న్యాయవాది జవ్వాజి ప్రసాద్ గౌడ్ నర్సయ్యకు చికిత్స కోసం 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట పాకాల అంజయ్య గౌడ్, సాధూపల్లి సత్యం, పాకాల శ్రీకాంత్, ఎదురుగట్ల తిరుపతి, జిల్లా సతీష్, సింగిటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద ఉచిత గ్యాస్ సామగ్రి పంపిణీ

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం మద్దిమల్ల గ్రామానికి చెందిన మహిళలకు ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద శ్రీ వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ వారి యజమాన్యంతో వీర్నపల్లి బీజేవైఎం మండల అధ్యక్షుడు బందారి మహేష్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్యాస్ సామగ్రిని పొందిన లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఈ పథకం తమ కుటుంబ జీవితాల్లో పెద్ద మార్పు తీసుకొస్తుందని పేర్కొన్నారు.మహిళల ముఖాలలో ప్రత్యేకమైన సంతోషం కనిపించగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

### విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో

## బంగ్లాదేశ్ ప్రధానమంత్రి దిష్టిబొమ్మ దహనం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసిల్ చౌరస్తా వద్ద విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం బంగ్లాదేశ్ ప్రధానమంత్రి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి పద్మాకర్, నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు శ్రీపెల్లి రవి, లింగంపేట్ శ్రీనివాస్ మాట్లాడుతూ బంగ్లాదేశ్లో మన హిందువులపైన జరుగుతున్న మారణకాండను నిరసిస్తూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పుడు బంగ్లాదేశ్ పాకిస్తాన్ రెండు దేశాలు విడిపోయి మన హిందువులు భారతదేశానికి వచ్చే వారిని అప్పుడున్న ప్రభుత్వం వారిని అడ్డుకోవడం జరిగింది. ఆనాడు జరిగిన ఊచకోత ఇప్పటికీ హిందువుల పైన జరుగుతూనే ఉందని ఎలాగైనా బంగ్లాదేశ్లో ఉన్న హిందువులను భారత ప్రభుత్వం చొరవ తీసుకొని వారిని కాపాడాలని కోరారు. దీప్తి చందు అనే ఒక హిందూ కేవలం దేవుడు అందరికీ సమానమే అని అన్నందుకు అతన్ని సజీవంగా నగ్నంగా ముస్లిం అందరూ కలిసి కొట్టి చంపి రోడ్డుపై విచక్షణ రహితంగా క్రూరంగా రోడ్డుపై ఈడ్చుకుంటూ వెళ్లి చెట్టుకు ఉరి తీయడం జరిగింది. చనిపోయాడని తెలిసి కూడా వారి కోపాన్ని ఆపలేక చెప్పులతో కొట్టడం దానికి నిరసనగా హిందువులపైన జరుగుతున్న దాడికి నిరసనగా బంగ్లాదేశ్ ప్రధానమంత్రి యొక్క దిష్టి బొమ్మ దగ్నం చేయడం జరిగింది. ప్రతి హిందువులను కాపాడాలని భారత దేశంలో ఉన్న ముస్లింలను కూడా ఏ విధంగా అయినా సరే వారి దేశాలకు పంపాలని రోహింగాలని మొత్తం ఎరివేయాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లాసహా కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్,మామిడాల రాములు,అనుపురం శ్రీధర్, వడ్ల కట్ట భూమేష్,ఎదురుగట్ల పరంధామ్, రాజేంద్రప్రసాద్ బిజెపి సీనియర్ నాయకులు రాజు, అంకరి సుధాకర్,మాడిశెట్టి మల్లేశం, చీటీ శేఖర్ చిట్ల గంగాధర్,బదే శంకర్,బ్రాహ్మణపల్లి రాజేందర్,బాలేటి శ్రీనివాస్ ప్రమోద్,నరేంద్ర శ్రీనివాస్, బిట్టు,నాగరాజ్,పులి శ్రీధర్,అశోక్ రావు, మహిపాల్, భారత్ సురక్షా సమితి సభ్యులు హిందూ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఆర్టి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం

**- జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా ఆంటీ రెట్రో వైరల్ తెరపి సమన్వయ కమిటీ సమావేశం జగిత్యాలలో ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా టిబి,ఎయిడ్స్, లెప్రసీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 4387 మందికి హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు ఉన్నారని వారిలో మూడువేల తొమ్మిది వందలు ఏఆర్టి చికిత్స తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తారీఖు నుండి ఇప్పటివరకు 117 మంది వ్యాధిగ్రస్తులను కొత్తగా గుర్తించామని వీరందరికీ ఏఆర్టి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. హెచ్ఐవి వ్యాధి యొక్క చికిత్స 95-95-95 విధానం అమల్లో ఉందని అనగా 95% జనాభా వారి యొక్క హెచ్ఐవి స్థితి గురించి తెలిసి ఉండాలని అన్నారు. 95% వ్యాధిగ్రస్తులు ఏఆర్టి చికిత్స తీసుకోవాలని, 95% ఏఆర్టీ చికిత్స తీసుకునే వ్యాధిగ్రస్తులలో వైరస్ యొక్క లోడు తగ్గింపబడాలని తెలిపారు. ఇప్పటవరకు 15963 రక్త పరీక్షలు చేశారని ఇందులో 117 మంది పాజిటివ్గా గుర్తించి వారిని ఏఆర్టి విధానంలో చికిత్స అందిస్తున్నామని తెలిపారు. అనంతరం డాక్టర్ శ్రావణి, డాక్టర్ శిరీష ఎయిడ్స్ వ్యాధి గురించి వాటి యొక్క చికిత్స విధానాల గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ డాక్టర్ శిరీష, డాక్టర్ శ్రావణి, డిపిఎం నరేం దర్, అనిల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కౌన్సెలింగ్ కేంద్రంలో వినియోగదారుల హక్కులు-జాగ్రత్తలపై హరిఅశోక్ కుమార్ మాట్లాడారు. మోసాలకు గురయిన వారు వినియోగదారుల కోర్టును ఆశ్రయించి న్యాయం పొందాలన్నారు. ప్రశ్నిస్తూ ఉంటేనే మరోసారి ఎవరినీ మోసం చేయకుండా ఉంటారని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము, కోశాధికారి వెలముల ప్రకాష్ రావు, పి.సి. హన్మంత రెడ్డి, పూసాల అశోక్ రావు, ఎమ్.డి.యాకూబ్, నాయిని సంజీవ రావు, విఠల్, కరుణ, పుప్పాల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లుల చెల్లింపులో జగ్గసాగర్ ఆదర్శం

**- 3 లక్షలు ఒకేసారి చెల్లించిన రైతులు - రైతులను అభినందించిన ఏడిఈ రవి**

**సూర్య మెట్పల్లి**



విద్యుత్ బిల్లులు ఏకకాలంలో చెల్లించి మండలంలోని జగ్గసాగర్ గ్రామ రైతులు ఆదర్శంగా నిలిచారు. 886 వ్యవసాయ సర్వీసులు ఉండగా ఆ సర్వీస్ లకు సంబంధించి 3 లక్షల రూపాయలు ఒకేసారి విద్యుత్ అధికారులకు చెల్లించారు. ఈ మేరకు రైతులను ఏడిఈ రవి అభినందించారు. ఆయన వెంట ఏఈ రమేష్ ఉన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**- ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ**

**సూర్య ధర్మపురి**



ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం 68 మందికి, గతంలో 104 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను మంత్రి పంపిణీ చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఇంద్ర మహిళా శక్తి, వడ్డీలేని రుణాలు, రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం వంటి పథకాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిని, మున్సిపల్ కమిషనర్, ధర్మపురి మండల ఎంఆర్వో శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనభట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ న్యాయ సలహాదారులుగా నియామకం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**






జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి, ధర్మపురి కోర్టులలో కేంద్ర ప్రభుత్వం తరపున వాదించడానికి కేంద్ర ప్రభుత్వ న్యాయ సలహాదారులుగా జగిత్యాల జిల్లాలోని పలు న్యాయవాదులను కేంద్ర ప్రభుత్వం న్యాయ సలహాదారులుగా నియమించింది. ఇందులో కేంద్ర ప్రభుత్వ ప్రధాన న్యాయవాదిగా చిరుకుమ్రి మదన్ మోహన్, అదనపు న్యాయవాదులుగా బెజ్జారపు ప్రవీణ్ కుమార్, అనుమల్ల కృష్ణ హరి,జున్ను రాజేందర్,సుతారి శ్రీనివాస్లు నియామకమయ్యారు, మీరు జగిత్యాల జిల్లాలోని పలుకోర్టులలో కేంద్ర ప్రభుత్వం తరపున అన్ని కేసులలో వాదనలు వినిపిస్తారు. ఇట్టి నియామకానికి సహకరించిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామ్ చందర్ రావు, బిజెపి లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు గోకుల్ రామారావు కు వారు ధన్యవాదాలు తెలియజేశారు.

## సుతారి శ్రీనివాస్, మరిపెల్లి గంగాధర్లను సన్మానించిన బార్ అసోసియేషన్ సభ్యులు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులు సుతారి శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వ న్యాయ సలహాదారుగా (అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్) గా,ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మరిపెల్లి గంగాధర్ లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కస్తూరి రమేష్,కోశాధికారి చింతకింది ప్రేమ్ కుమార్,ఏజీపీ గోనె రాజేష్ కన్నా,సీనియర్ న్యాయవాదులు గంగుల రాం గోపాల్, తోట ఆంజనేయులు, బొడ్డు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఉచిత కంటి పరీక్షలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లాలో 6 నుండి 10వ తరగతి చదివే ప్రభుత్వ గురుకుల విద్యార్థులకు అందత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 132 మంది విద్యార్థులను పరీక్షించి దృష్టిలోపం ఉన్న పిల్లలకు త్వరలో అద్దాలు పంపిణీ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ఆర్ బి ఎస్ కే వైద్యులు డాక్టర్ సురేందర్, డాక్టర్ విద్య, ఆప్తాల్మిక్ ఆఫీసర్ తిరుపతి, కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వెల్లుల్ల సర్పంచ్కు సన్మానం

**సూర్య మెట్పల్లి**



వెల్లుల్ల గ్రామ సర్పంచ్గా బాధ్యతలు స్వీకరించిన గూడూరు తిరుపతిని యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఆసీస్ దోక్ ఘనంగా సన్మానించారు. వెల్లుల్ల గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గట్ల శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ నూతుల రాజిరెడ్డి ఉన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి

గురువారం 25 డిసెంబర్ 2025



## 'గోపా' స్వర్ణోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

### - జిల్లా అధ్యక్షుడు మంద రమేష్ గౌడ్ పిలుపు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




గౌడ అధికారులు, వృత్తి నిపుణుల సంఘం (గోపా) స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ఈ నెల 26వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న స్వర్ణోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని గోపా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మంద రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలకు అనుగుణంగా గౌడ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దడమే గోపా ప్రధాన లక్ష్యమని అన్నారు. గత ఐదు దశాబ్దాలుగా విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తూ, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ, హైదరాబాద్ వంటి నగరాల్లో ఉచిత హాస్టల్ వసతి కల్పిస్తూ వారి ఉన్నత విద్యకు అండగా నిలుస్తోందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా నుండి అధిక సంఖ్యలో కులబంధువులు, విద్యావంతులు, వృత్తి నిపుణులు హైదరాబాద్‌లో జరిగే భారీ బహిరంగ సభకు హాజరై స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో గోపా ప్రధాన కార్యదర్శి బందారపు యాదగిరి గౌడ్, కోశాధికారి దేవేందర్ గౌడ్, గౌరవ సలహాదారులు బుర్ర జగదీశ్వర్ గౌడ్, ఉపాధ్యక్షులు బాలసాని స్వామి గౌడ్, వీరగోని శ్రీనివాస్ గౌడ్, అడ్డగుంట రాజేందర్ గౌడ్, మాచిడి మహేందర్ గౌడ్, పర్శల దేవేందర్ గౌడ్, మెంటపోతుల రాజయ్య గౌడ్, బొంగోని సదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్ డే

### - ఉప సర్పంచులను సన్మానించిన యాజమాన్యం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లిలోని సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్ డే మరియు రైతు దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో రైతులు, తాతలు-ముత్తాతలు, తల్లిదండ్రులు హాజరై వేడుకలకు ప్రత్యేక శోభగా మలిచారు. ఈ సందర్భంగా తాతలు-ముత్తాతల అందరిని ఘనంగా పూల వర్షంతో ఆహ్వానం పలికారు,వారు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఆనందంగా గడిపారు. పిల్లలతో కలిసి తాతలు-ముత్తాతలు నవ్వులు పూయిస్తూ కార్యక్రమాన్ని ఆస్వాదించడంతో పాఠశాల ఆవరణ మొత్తం ఆనందంతో నిండిపోయింది.పిల్లలు తమ తాత అమ్మమ్మలకు గిఫ్ట్ అందించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పిల్లల జీవితంలో తాతలు-ముత్తాతల పాత్ర అత్యంత కీలకమని, వారు పిల్లలకు మంచి విలువలు, సంస్కారం, నడవడి, జీవన పాఠాలను నేర్పిస్తారన్నారు. కుటుంబ వ్యవస్థను బలపరచడంలో తాతలు-ముత్తాతల సేవలు అమూల్యమని పేర్కొన్నారు. అలాగే రైతుల ప్రాముఖ్యతపై రైతులు సమాజానికి వెన్నెముకని, మనం రోజూ తినే ఆహారం రైతుల కష్టానికి ఫలితమన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ రైతులను గౌరవించాలని, వారి సేవలను గుర్తించి విలువ ఇవ్వాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ తల్లిదండ్రులను ప్రేమతో చూసుకోవాలని, వారిని వృద్ధాశ్రమాలకు పంపకుండా ఇంట్లోనే ఆదరించాలని సూచించారు.పిల్లల కోసం తాతలు-ముత్తాతలు జీవితాంతం త్యాగాలు చేస్తారని,వారి ప్రేమను మరువకూడదన్నారు.ఈ కార్యక్రమంలో పెగడపల్లి వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,రైతులు, తాతలు-ముత్తాతలు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ వేడుకలు పిల్లల్లో సంప్రదాయ విలువలు, రైతులపై గౌరవం పెంపొందించడంలో ఎంతగానో ఉపయోగపడ్డాయని నిర్వాహకులు తెలిపారు.









## ఎమ్మెల్యే విజయ రమణారావు ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులు

### - మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని మండల గ్రామాల్లో ఎమ్మెల్యే విజయ రమణారావు ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఎల్లమ్మ తల్లి గుడి మీదుగా సమ్మక్క సారాలమ్మ జాతర మీదుగా పోచంపల్లి వరకు డిఎంఎఫ్‌టి నిధులు రూ 95 లక్షలతో బిటి రోడ్డును మంజూరు చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు, స్థానిక మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ లకు గ్రామ సర్పంచ్ పోశాల శైలజ సదానందం గౌడ్ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలుపుతూ స్వీట్లు పంచిపెట్టి టపాసులు పేల్చారు. ఈ సందర్భంగా చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో గతంలో ఎన్నడు లేని విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి పనుల కోసం కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్న ఘనత ఒక్క ఎమ్మెల్యే విజయరమణారావుకే దక్కుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఎమ్మెల్యే విజయ రమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజనవేన సదయ్య, గ్రామ సర్పంచ్ పోశాల శైలజ సదానందం గౌడ్, మాజీ ఎంపీటీసీ మొగిలి సదానందం ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గౌడ కులస్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలన

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని అప్పన్నపేట గ్రామ సర్పంచ్ ఆరె సంతోష్ కుమార్ బుధవారం పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన డ్రైనేజీలో చెత్తా చెదారాన్ని సిబ్బందితో తొలగించాలని సూచించారు. ప్రతి వార్డులో డ్రైనేజ్ క్లీన్‌గా ఉండాలని, పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని తెలిపారు. ఆయన వెంట వార్డు సభ్యులు పిడుగు మమత నరేందర్, గ్రామస్తులు అనవేన శంకర్, అనవేన శ్రీకాంత్, తమ్మనవేన శ్రీనివాస్, అనవేన రమేష్, రేశవేన సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి అయ్యప్ప దేవాలయంలో శాశ్వత అన్నప్రసాదంలో భాగంగా ఉమ్మడి జిల్లా బీజేవైఎం మాజీ రాష్ట్ర నాయకులు కారుకూరి సుధాకర్ అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయాలి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



కరీంనగర్ లోని పారమిత పాఠశాలలో జరగబోయే రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డిసెంబర్ 26 27 28 తేదీలలో అట్టహాసంగా జరగనున్నాయి. విద్యార్థిని విద్యార్థులకు సైన్స్ పట్ల అభిరుచి అవగాహనను పెంచే ముఖ్య ఉద్దేశంతో ప్రతి ఏటా చెకుముకి సంబరాలను నిర్వహించడం జరుగుతుందని పెద్దపెల్లి జిల్లా చెకుముకి కన్వీనర్ కాంపల్లి లక్ష్మణ్ పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి చెకుముకి సంబరాలలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఎమ్మెల్యేను కలిసిన పందిళ్ల గ్రామ పంచాయితీ పాలకవర్గం


**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ల గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ అభివృద్ధి కోసం నూతన పాలకవర్గం పాటుపడాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఉప సర్పంచ్ దర్శల రవి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. పందిళ్ల గ్రామ నూతన పాలకవర్గం సర్పంచ్ మిట్టపల్లి కోమరయ్య, ఉప సర్పంచ్ దర్శుల రవి, వార్డు సభ్యులు ఇల్లందుల శంకర్ గౌడ్, చిలుముల స్వరూప సందీప్, కొత్తగట్టు కళ్యాణి మధు, పోతరవేన లక్ష్మి, శంకర్, తాండ్ర రమేష్, చిలుముల వినేష్, ఇల్లందుల రాజు, కీర్తి విజయ్,మిట్టపల్లి శివ, సుమన్, శ్రీకాంత్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్

**సూర్య-పెద్దపల్లి రూరల్**




మండలంలోని మూలసాల గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జూపాక శ్వేత వెంకటేష్, వార్డు సభ్యులు మర్యాద పూర్వకంగా మాజీ శాసన సభ్యులు దాసరి మనోహర్ రెడ్డి వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మూలసాల గ్రామ సర్పంచ్ జూపాక శ్వేత వెంకటేష్ మరియు వార్డు సభ్యులను మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి శాలువాతో సన్మానించి, ప్రజలకు నిబద్ధతతో సేవలు అందిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డ్ సభ్యులకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ఎంపిటిసి రాంరెడ్డి,నాయకులు కొయ్యడ శ్రీనివాస్,వార్డ్ నెంబర్లు మల్లయ్య, ప్రవీణ్, నరేష్, వంశీ, విజయ, వేణు, నాయకులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్య భారతీయ సంస్కృతికి చిహ్నం

## - విద్య జ్ఞానాన్ని, వివేకాన్ని పెంచేలా ఉండాలి - శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి

**సూర్య, హుజురాబాద్**

భారతదేశం పురాతన సంస్కృతికి నిలయమని, విలువలతో కూడిన విద్య భారతీయ సంస్కృతికి చిహ్నం లాంటిదని, వాటిని మనం కొనసాగించాలని శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని వెంకట్ సాయి గార్డెన్‌లో ప్రజ్ఞా వికాస తరంగిణి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు విలువలు - విద్య పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జీయర్ స్వామి మాట్లాడుతూ బ్రిటిష్ వారి కాలంలో మెకాలే విద్య విధానం ఉండడం వల్ల అప్పటి యువకులు జ్ఞాన సముపార్జన పెద్దగా సంపాదించుకోలేకపోయారని, కేవలం ఉద్యోగం కోసం మాత్రమే అవసరమయ్యేదని అన్నారు. భారతీయ విద్యా విధానం, నైతిక విలువలకు, జ్ఞానాన్ని విజ్ఞానాన్ని పెంచే విధంగా ఉందని అన్నారు. భారతీయ విద్యా విధానంలో పిల్లలకు బాల్యం నుండే బాధ్యతలు, హక్కులు, విధులు నేర్పడమే కాకుండా నైతికత నేర్పుతున్నారని అన్నారు. శాస్త్రీయ విజ్ఞానం పెరిగిపోయిన సమయంలో కూడా భారతీయ విజ్ఞానం తన ప్రభావం తగ్గలేదన్నారు. మన సంస్కృతికి మూలమైన భగవద్గీతలో చెప్పిన అనేక విషయాలు సమాజంలో మంచిని తెలుపుతున్నాయని అన్నారు. కేవలం మార్కుల కోసమే కాకుండా వాస్తవమైన జ్ఞానాన్ని పిల్లలు విద్య ద్వారా పొందాలని, మానవత్వం, మానవతా విలువలు కలిగి ఉన్న నేటి పిల్లలు మంచి పౌరులుగా మారుతారని అన్నారు. భక్తితో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కూడా పాటించాలని, దానివల్ల మనిషి యొక్క జన్మ సార్థకత మవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞా వికాస తరంగిణి రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ...విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి సమాజంలో మేలు చేసే వ్యక్తులుగా మారాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు ముసిపట్ల తిరుపతి రెడ్డి, సంపత్ రావు, వకులాభరణం వెంకటేశ్వర్లు, బద్దుల రాజ్ కుమార్, పి. రవీందర్ రెడ్డి, ఎం. ప్రసాద్, ఏ. మహిపాల్ రెడ్డి, రమణారెడ్డి, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్

## - కోతులను పట్టిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న కొత్త సర్పంచ్ భవాని

## - కోతుల బెడదనుండి విముక్తి కల్పిస్తున్న సర్పంచ్

**సూర్య, చిగురుమామిడి**

చిగురుమామిడి మండల కేంద్రంలో ఇటీవల జరిగిన రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో కోతుల ను పట్టించి సమస్య తీరుస్తా ఓటు వేసి గెలిపించండి అంటూ ఇచ్చిన హామీ మేరకు చిగురుమామిడి సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఏరియాతోపాటు చిగురుమామిడి బస్టాండ్ ఏరియాలో ఒకేరోజు దాదాపు 150కోతులను తమ సొంత ఖర్చులతో పట్టించారు.అధికార బాధ్యతలు చేపట్టగానే ఎదురవుతున్న ప్రధాన సమస్యల్లో ఒకటైన కోతుల బెడదను పరిష్కరించేందుకు చిగురుమామిడి సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ కంకణం కట్టుకున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా తెల్లవారితే కోతులతో,ప్రజలు,విద్యార్థులు, రైతులు నానా ఇబ్బందులను పడుతున్న తీరును చూసి ఎన్నికల్లో



హామీ ఇచ్చారు. మండల కేంద్రానికి నిత్యం మండలంలోని 17గ్రామాల్లోని ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వస్తు పోతుంటారు.రోడ్లపై వెళ్లకుండా నిత్యం దాదులకు పాల్పడుతూ మండల ప్రజలను కోతులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరి సహకారంతో చిగురుమామిడి మండల కేంద్రాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు ముందుకు వెళ్తున్నామని చెప్పారు.మండల కేంద్రంలో కోతుల బెడద లేకుండా వారం రోజులపాటు పూర్తిస్థాయిలో పట్టిస్తామని చెప్పారు.మండల కేంద్రంలో సర్పంచ్ ఆకవరం భవాని కోతులను పట్టిస్తుండడంతో మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.పట్టుకున్న కోతులను గోదావరిఖని బసంత్ నగర్ అడవుల్లో వదిలేసేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కాశబోయిన విజయలక్ష్మి రాజు, మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్,వార్డు సభ్యులు చెరుకు సమ్మయ్య,మాజీసింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య,బిఆర్ఎస్ జిల్లా నాయకులు బెజ్జంకి రాంబాబు,చెరుకు సంజీవ్,రాజు, పెనుకుల శ్రీనివాస్,చెరుకు రాజనర్సు, కాశవేణి శ్రీనివాస్,బూరుగు రాజయ్య,సురేష్,తాళ్లపల్లి అరవింద్, ఉల్లెంగుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కోట పబ్లిక్ స్కూల్లో ఘనంగా ముందస్తు క్రిస్మస్ సంబరాలు

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్లోని రేకుర్తి ప్రాంతంలో గల కోట పబ్లిక్ స్కూల్ కేంద్ర కార్యాలయంలో ముందస్తు క్రిస్మస్ సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి కోట పబ్లిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, కరుణ, సేవాభావాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. యేసుక్రీస్తు బోధించిన సత్యం, త్యాగం, మానవతా విలువలు



విద్యార్థుల జీవితాలకు మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు.విద్యార్థులు క్రిస్మస్కు సంబంధించిన పాటలు, నృత్యాలు, నాటికలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. శాంతి సందేశాన్ని చాటే కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాంటా క్లాజ్ వేషధారణలో విద్యార్థులు పాల్గొనడం వేడుకలకు మరింత రంగు అద్దింది. పాఠశాల ప్రాంగణాన్ని క్రిస్మస్ అలంకరణలతో అందంగా ముస్తాబు చేయగా, పండుగ శోభ వెల్లివిరిసింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. చివరగా క్రిస్మస్ శుభాకాంక్షలతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కోట పబ్లిక్ స్కూల్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని కోట పబ్లిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి తెలిపారు. ముందస్తు క్రిస్మస్ సంబరాలు సంతోషం, స్నేహభావంతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇద్దరిని ఆదుకున్న రక్తదానం

**సూర్య, కరీంనగర్ టౌన్**

కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆపదలో ఇద్దరికి రక్తం అవసరం కాగా ఆదుకున్నట్లు ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రాపోలు గోపికృష్ణ తెలిపారు. కరీంనగర్ లోని ప్రతిమ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వ్యక్తికి (30) గుండెకు ఆపరేషన్ నిమిత్తం ఆపదలో అరుదైన "ఎబి" పాజిటివ్ రక్తం అవసరం కాగా సంస్థ సభ్యుడు కె.సంజీవ్ 23వ సారి రక్తదానంతో





ఆదుకున్నాడు. అలాగే అపోలో రీచ్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆపదలో "ఓ" పాజిటివ్ ప్లేట్లెట్స్ అవసరం కాగా సంస్థ సభ్యుడు సాయినాథ్ ప్లేట్లెట్స్ దానంతో ఆదుకున్నారు.ఈ సందర్భంగా ప్రాణదాతలుగా నిలిచిన కె.సంజీవ్, సాయినాథ్‌ను ఆసరా ఫౌండేషన్ అధ్యక్షులు ఎన్ ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపి కృష్ణ, సభ్యులు ఎ. మహేందర్, బి. మహేశ్,జి. తిరుపతి, ఎస్. నిఖిల్ తదితరులు అభినందించారు.

# కేంద్ర మంత్రిని కలిసిన గునుకుల కొండాపూర్ పాలకవర్గం

**సూర్య, కరీంనగర్**



గునుకుల కొండాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ ఉప సర్పంచ్ నాలపట్ల రాజు పాలకవర్గం కేంద్రమంత్రి బండి సంజయ్ ను కలిసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. పాలక వర్గం చొక్కల లక్ష్మయ్య చొక్కల సంగీత నాలపట్ల పరుశురాం బూట్ల శ్రీలత సుధ సుధా వోణి సాయి తేజ సొల్లు హరీష్. అనుమండ్ల పద్మ లింగంపల్లి రేణుక కొరివి నాగవ తదితరులు పాల్గొని గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని గ్రామపంచాయతీ భవనం కోసం, మురికి కాలువ నిర్మాణం కోసం, సిసి రోడ్లు మా గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరడం జరిగింది.

# అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**సూర్య, కరీంనగర్**



స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ముందస్తు క్రిస్మస్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,ఏసుక్రీస్తు బోధనలు ఎంతో విలువైనవని,అవి మానవాళికి స్ఫూర్తిదాయకమని అన్నారు.క్రిస్మస్ పండుగ ప్రేమ, ఆప్యాయత, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు.కార్యక్రమ ప్రారంభంలో ఏసుక్రీస్తు చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు. ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ, అనురాగం, మానవత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతం ఆకట్టుకుంది. ప్రాంగణాన్ని క్రిస్మస్ ట్రీలు, శాంతా క్లాజ్ ఆకృతులతో అందంగా అలంకరించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరకొండ దీపక్ నియామకం

**సూర్య, కరీంనగర్**



బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కన కాల శ్యామ్ కురుమ, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దేవరకొండ దీపక్ ను నియమించినట్లు బీసీ యువజన సంఘం అధ్యక్షుడు మాదాసు సంజీవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ పునరుద్ధరించి బీసీలకు రుణాలు మంజూరు చేయాలని, వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో యువకులను అత్యధికంగా గెలిపించుటకు కృషి చేస్తామని తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన బీసీ సంఘాల నాయకులు వంగల రవి గోపాల్, దుంపటి మురళీ, మంద వెంకన్న, సాయితేజ, శివ తదితరులకు దేవరకొండ దీపక్ కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీ సంక్షేమ సంఘం కొత్తపల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి నియామకం

**సూర్య, కరీంనగర్**



బీసీ సంక్షేమ సంఘం కొత్తపల్లి మండల అధ్యక్షులు పిసర రాజశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కుంట చంద్రయ్యను బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి నియామక పత్రం అందజేశారు.ఇట్టి నియమకానికి సహకరించిన బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం అభివృద్ధికి, బీసీల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని బీసీ పథకాలు ఎలా అమలు చేసుకోవాలని ప్రజలకు తెలియజేస్తూ అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానని బీసీ రిజర్వేషన్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తూ పోరాటాలకు సంసిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వాయిల రాజకుమార్, బీసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు బోయిని ప్రశాంత్, ఆశిష్ గౌడ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 27న కరీంనగర్ పార్లమెంట్ స్థాయి

# నూతన సర్పంచ్‌లకు సన్మానం

### - కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ స్థాయిలో ఇటీవల నూతనంగా ఎన్నిక కాబడిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులను ఘనంగా సన్మానించే కార్యక్రమంలో భాగంగా ఈనెల 27న కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఉ.11:00గం.కు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇట్టి సమావేశానికి జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, కరీంనగర్ పార్లమెంటరీ స్థాయి, శాసనమండలి, శాసనసభ స్థానాలకు పోటీ చేసిన అభ్యర్థులు హాజరవుతారని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలియజేసినారు. ఇట్టి సమావేశానికి లోక్‌సభ పరిధిలోని కార్పొరేషన్ చైర్మన్లు, గ్రంథాలయ సంస్థ చైర్మన్లు, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల, అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్ ప్రతినిధులు, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని పిలుపు ఇచ్చారు.

## ఐ వి వై పాఠశాల ఆవరణలో ముందస్తు క్రిస్మస్ సంబరాలు సాంటా స్టెప్స్ తో విద్యార్థుల సందడి

**- క్రిస్మస్ వేడుకలకు శుభారంభం పలికిన ఐ వి వై పాఠశాల విద్యార్థులు**

**సూర్య కొత్తపల్లి**



స్థానిక సీతారాంపూర్‌లోని ఐవివై పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వ్యవస్థాపకులు పసుల మహేష్, డైరెక్టర్ పసుల జయశ్రీ, ప్రిన్సిపల్ కోలమాలతి ఈ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంలో వ్యవస్థా పకులు పసుల మహేష్ మాట్లాడుతూ క్రిస్మస్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని ప్రేమ, సేవ, దానం, ఐక్యత వంటి విలువలను మనకు గుర్తుచేసే పవిత్రమైన సందర్భమని, ఏసుక్రీస్తు జన్మ మనకు ఒక గొప్ప సందేశాలు ఇస్తుందని వారు విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల అసెంబ్లీ ప్రాంగణంలో విద్యార్థులు సాంటాక్లాజ్ వేషధారణలో నృత్యాలు క్రిస్మస్ క్యారల్స్, పాటలు నాటికలు ప్రదర్శించి అందరినీ అలరించారు. విద్యార్థులు యేసు క్రీస్తు జననం గురించి అతడి జీవితం గురించి నాటికల ద్వారా (స్కిట్) ప్రేమ, సహాయ స్ఫూర్తి ఐక్యత వంటి క్రైస్తవ మత సందేశాలను విద్యార్థులకు వివరించారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ ఈ విలువలను విద్యార్థులు తమ జీవితంలో ఆచరణలో పెట్టాలని వారు పేర్కొన్నారు.

## నా పల్లె... నా ప్రాణం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

నా పల్లె...నా ప్రాణం అనే నినాదాన్ని ప్రతి వ్యక్తి ముక్తకంఠంతో వినిపించాలని జాతీయ సామాజికవేత్త, జాతీయ భద్రత సభ్యులు డాక్టర్ ఘన శ్యాం ఓజా అన్నారు. బుధవారం హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సేవలో ప్రతి వ్యక్తి తగినంత సేవ చేయాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సామాజిక సైనికులు లాగా సేవా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆంజనేయ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సుగుణ, అధ్యాపకులు తులసిదాస్, రాజేశం, రహీముద్దీన్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పారమిత విద్యాసంస్థలలో కన్నుల పండుగగా క్రిస్మస్ వేడుకలు

**సూర్య కరీంనగర్**



స్థానిక నగరం లోని పారమిత విద్యాసంస్థలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా చిన్నారులు చేసిన నృత్యాలు, పాడిన గీతాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ సందర్భంగా యేసు క్రీస్తు జననంపై చేసిన నాటిక అందరినీ ఆకట్టుకుంది. కొందరు విద్యార్థులు క్రిస్మస్ తాత(శాంతాక్లాజ్) వేషధారణలో పిల్లలకు, ఉపాధ్యాయులకు క్రిస్మస్ గిఫ్ట్స్,చాక్లెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డా.ప్రసాదరావు తల్లితండ్రులకు, విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్లోని సెయింట్ జార్జ్-CBSE విద్యాసంస్థలలో సెమీ క్రిస్మస్ సంబరాలు

**సూర్య కొత్తపల్లి**

కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల(CBSE) రేకుర్తి, విద్యానగర్, తీగలగుట్టపల్లిలో గల సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్‌ల (CBSE)లో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఏసుక్రీస్తు జన్మదినమును పురస్కరించుకొని చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి సారథ్యంలో సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఏసుక్రీస్తు యొక్క జన్మ వృత్తాంతాన్ని మరియు వారు చూపిన దయ జాలి ప్రేమలను నాటక ప్రదర్శన ద్వారా కళ్ళకు కట్టినట్టుగా ప్రదర్శించారు. తదుపరి విద్యార్థులు క్రిస్మస్ పాటలు మరియు నృత్య ప్రదర్శనలతో అలరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ కేక్‌ని అధ్యాపక బృందంతో కట్ చేశారు.




## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని వరంగల్ రోడ్‌లో గల హెచ్.పి పెట్రోల్ పంపు ఎదురుగా వరంగల్ నుండి హుజురాబాద్ వస్తున్న కారును వేగంగా టిప్పర్ ఢీకొంది. ఈ సంఘటనలో బోర్నపల్లికి చెందిన చిలుక తిరుపతికి గాయాలయ్యాయి. కారు ధ్వంసం అయింది. కాగా ఢీ కొట్టిన టిప్పర్ ఆగకుండా వెళ్ళిపోయింది.

## దక్షిణాది రాష్ట్రాల ఈత పోటీలకు కంకణాల స్వరణ్, భువన్ ఎంపిక

**సూర్య కరీంనగర్**



ఈ నెల 27 నుంచి 29 వరకు హైదరాబాదులోని గచ్చిబౌలి జిఎంసి బాలయోగి స్టేడియంలో నిర్వహించనున్న దక్షిణాది రాష్ట్రాల ఈత పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి కంకణాల స్వరణ్ అర్హత సాధించారు. ఈనెల 8, 9 తేదీలలో ఆదిలాబాద్‌లో తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో బాలుర విభాగంలో గ్రూప్ వన్ 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ విభాగంలో స్వరణ్ రాణించి సిల్వర్ మెడల్‌ని సాధించారు. రాష్ట్రస్థాయి పోటీలలో రాణించడంతో స్వరణ్ ను సౌత్ జోన్ లెవెల్ క్రీడలకు క్రీడా శాఖ అధికారులు ఎంపిక చేశారు. అదేవిధంగా వాటర్ పోలో జట్టుకు భువన్ ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా స్వరణ్, భువన్‌ను ఉమ్మడి జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రటరీ కృష్ణమూర్తి, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, కోచ్లు చంద్రశేఖర్, సంపత్, శ్రీకాంత్ అభినందించారు.

## బీఆర్ఎస్ డివిజన్ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగరంలోని హుస్సేనీపురా ప్రాంతంలో గల 32వ డివిజన్లో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ కార్యాలయాన్ని కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆయనతో కలిసి పాల్గొన్నారు. ఈ డివిజన్ కార్యాలయాన్ని మాజీ సుడా డైరెక్టర్ షేక్ యూసుఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అంకితభా వంతో పని చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి డివిజన్ కార్యాలయాలు కేంద్రాలుగా మారాలని అన్నారు.

## రాంహన్మాన్ నగర్ సర్పంచ్‌ను సన్మానించిన కేంద్ర మంత్రి

**సూర్య తిమ్మాపూర్**



స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా తిమ్మాపూర్ మండలంలోని రాంహన్మాన్ నగర్ సర్పంచ్‌గా గెలిచిన బీజేపీ కార్యకర్త పిస్క సౌజన్య-కృష్ణకిషోర్‌లను కేంద్ర మంత్రి బండి సంజయ్ శాలువాతో సన్మానించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ మద్దతుతో గెలిచిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు వార్డు సభ్యులకు బుధవారం సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సౌజన్య, ఉప సర్పంచ్ అందె శేఖర్,వార్డు సభ్యులు మెండె రాధ, గుంటుక లత, ఉప్పులేటి ప్రవీణ్, కర్ణకంటి శ్రీనివాస చారి,పోరండ్లకు చెందిన నాంపల్లి సత్తయ్య, పతాకుల చుక్కయ్య,బాలయ్య పల్లి వార్డు సభ్యులు జాడి రాజు, వచ్చునూర్ వార్డు సభ్యులు వీణవంక అంజిలకు సన్మానం చేసి గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని సూచించారు. కేంద్రం ఇస్తున్న నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని ధైర్యంగా ప్రజలకు సేవలు చేయాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,బిజెవైఎం అధ్య క్షులు గడ్డం అరుణ్,వేల్పుల రవీందర్ యాదవ్,తక్కిటి దేవేందర్ రెడ్డి, ఉప్పులేటి జీవన్,గుంటుక రాజ్ కుమార్, మారం శివ, వెంకటేష్ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉచితంగా దహన సంస్కారాలు

**- రంగారావుపల్లిలో ఉచిత అంత్యక్రియలకు గ్రామపంచాయతీ ఏకగ్రీవ తీర్మానం**

**సూర్య గంగాధర**



గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామంలో ఉచిత అంత్యక్రియల కార్యక్రమానికి జీపీ పాలకవర్గం శ్రీకారం చుట్టింది. గ్రామంలో లంక భూదమ్మ అనే వృద్ధురాలు మరణించగా ఆమె అంత్యక్రియలను జీపీ పక్షాన నిర్వహించారు. గ్రామంలో ఎవరు మరణించిన గ్రామ పంచాయతీ పక్షాన ఉచిత అంత్యక్రియలు నిర్వహించడానికి జీపీ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేస్తూ ఆమోదం తెలిపింది. దీంతో ఈ గ్రామంలో వృద్ధురాలి మృతితో నేటి నుండే ఉచిత అంత్యక్రియల కార్యక్రమం అమల్లోకి వచ్చింది. స్థానిక సర్పంచ్ దాసరి శంకరయ్య ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు దహన సంస్కారాల కైనా ఖర్చు మొత్తాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందించారు. సేవా కార్యక్రమాలతో తమ జీపీ పాలకవర్గం ముందుకు సాగాలనే సంకల్పంతో ఉచిత అంత్యక్రియల కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం మానవత ధర్మంగా తాను తన పాలకవర్గం భావించి ఈ ఉచిత అంత్యక్రియల కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.

## జిల్లా వినియోగదారుల ఫోరం జడ్జి శ్రీలతను కలిసిన కరీంనగర్ జోనల్ చైర్మన్ గడప కోటేష్ కుమార్

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ జిల్లా వినియోగదారుల ఫోరం జిల్లా జడ్జి శ్రీలతను కరీంనగర్ జోనల్ చైర్మన్ గడప కోటేష్ కుమార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వినియోగదారులకు సంబంధించిన ఫిర్యాదులు హక్కులను గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా గౌరవ అధ్యక్షులు రామరాజు రామారావు, జిల్లా ఉపాధ్యక్షులు అని మాస నితిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**సూర్య కరీంనగర్**




కొత్తపల్లి మండలం ఎలాందల్ గ్రామానికి చెందిన ఎత్తారు సమ్మయ్య అనే వ్యక్తి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తుండగా తీగలగుట్టపల్లి లోని రైల్వే గేట్ వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను సీజ్ చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపనైనది. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# వైద్యులు ఉత్తమ సేవలు అందించి గుర్తింపు పొందాలి...

## - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

## - రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఘనంగా వైట్ కోట్ సెర్మనీ

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఉత్తమ వైద్య సేవలు అందించి గుర్తింపు పొందాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైట్ కోట్ సెర్మనీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం పలువురు వైద్య విద్యార్థులకు వైట్ కోట్ లు అందజేసి అభినందిం చారు.విద్యార్థుల వద్దకు వెళ్లి వారి ఆసక్తులు, భవిష్యత్ లక్ష్యాన్ని తెలుసుకొని వారితో చర్చించారు.వైద్య కళాశాలలో ఉన్న ఖాళీల భర్తీకి



కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ వైద్యులకు సమాజంలో మంచి గౌరవం,గుర్తింపు ఉందని వివరించారు.రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థులు అన్ని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని,జాతీయ స్థాయిలో జిల్లా కళాశాలకు ఖ్యాతి తీసుకురావాలని ఆకాంక్షించారు.ప్రతి అంశాన్ని నేర్చుకోవాలని,భవిష్యత్ లో ఉన్నత వైద్యులుగా గుర్తింపు పొందాలన్నారు.తాము ఎంచుకున్న విభాగంలో మంచి డాక్టర్ గా ఎదగాల ని తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలువాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ,సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రవీణ్, సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ సంతోష్ కుమార్,సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

## - సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

## - వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ ఆసుపత్రులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఒక్కో పీహెచ్‌సీ వారీగా సాధించిన ప్రగతి, పీహెచ్‌సీ వారీగా కాన్పులు తదితర వివరాలపై సమీక్షించారు. ప్రసవాలు, ఆరోగ్య మహిళ, ఎన్ఆర్సి, ఆర్బిఎస్కే,108సేవలు, ఆరోగ్యశ్రీ, ఐ, డెంటల్ ఎగ్జామినేషన్, లెప్రసీ సర్వే, టీబీ, ఇమ్యూనైజేషన్ క్యాలెండర్, బూస్టర్ డోస్, గర్భిణీల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయడంపై చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కనీసం 80శాతం డెలివరీలు ప్రభుత్వ దవాఖానల్లోనే జరిగేలా చూడాలని, గర్భిణీలకు ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలని అన్నారు. గర్భం దాల్చిన నాటి నుంచి కాన్పు అయ్యేంత వరకు ఆరోగ్య పరిరక్షణపై ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఆర్ బి ఎస్ కే పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్దేశించిన



సంఖ్యలో విద్యార్థులకు స్క్రీనింగ్ చేయాలని, పనితీరు మెరుగు పరచుకోకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి గర్భిణి సంబంధించిన వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, గర్భిణీల్లో రక్త హీనత లేకుండా చూడాలని అన్నారు. నాణ్యమైన సేవలందిస్తూ ప్రభుత్వ దవాఖాన పని తీరు పట్ల ప్రజల్లో మరింత నమ్మకాన్ని పెంచాలని తెలిపారు. పలు ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరుగుతుండటంపై వైద్యాధికారులను ప్రశంసించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ మందుల కొరత రాకుండా చూడాలన్నారు. రాష్ట్రంలోనే మొదటిసారి జిల్లాలో డెంటల్ ఎగ్జామినేషన్ నిర్వహిస్తున్నామని పాఠశాలల్లో, పంచాయితీల్లో వైద్య శిబిరాలు నిర్వహించి పరీక్షలు చేయాలన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉన్న ఆంబులెన్స్‌ను డ్రైవర్లు లేరనే కారణంతో ఖాళీగా ఉంచొద్దని.. అవసరమైన సిబ్బంది ఉన్నచోట సర్దుబాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు.టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా నిక్షయ్ పోర్టల్ లో టీబీ వ్యాధిగ్రస్తుల వివరాలు నమోదు చేయాలని సూచించారు. వారికి అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం అందించే మందుల కోసం రాష్ట్రంలోనే మన జిల్లాలో ప్రైవేట్ ఆస్పత్రుల నుంచి ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారి సంఖ్య పెరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.ఇందుకు సిబ్బందిని అభినందించారు. అనంతరం క్రిస్మస్ ను పురస్కరించుకొని కేక్ కట్ చేశారు.ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ వెంకటరమణ, అదనపు డీఎంహెచ్ఓ సుధా, డిప్యూటీ డిఎంహెచ్ఓలు చందు నాయక్, రాజగోపాల్, ఇమ్యునైజేషన్ అధికారి సాజిదా, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, జిజిహెచ్ సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంఓ నవీన, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.


# నెల రోజుల్లో పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి

## - లేదంటే హైదరాబాద్లో పరేడ్ నిర్వహణ - కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరిక

## - నూతన బీజేపీ సర్పంచులకు సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాబోయే నెల రోజుల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిధులు ఇవ్వకపోతే సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో కలిసి



హైదరాబాద్ నడిబొడ్డున పరేడ్ నిర్వహిస్తామని హెచ్చరించారు.కరీంనగర్ రేకుర్తిలోని శుభం గార్డెన్స్లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బీజేపీ మద్దతుతో గెలిచిన 108 మంది సర్పంచులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, ఉపాధి, విద్య, వైద్యం గ్రామాల అభివృద్ధికి కీలకమని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ సర్పంచులు గెలిచిన గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్, ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్లు, పీహెచ్సీలకు



మెడికల్ ఎక్విప్మెంట్స్ అందిస్తామని తెలిపారు. 9వ తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేస్తామని ప్రకటించారు.గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసిన తరువాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ, ఎన్నికల సాకుతో నిధులు ఆపితే తీవ్ర ఉద్యమాలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వానికి బండి సంజయ్ అల్టిమేటం ఇచ్చారు.

# జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

## - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా ప్రజలకు కలెక్టర్ బి. సత్యప్రసాద్ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన పండుగని కలెక్టర్ పేర్కొన్నారు.ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ప్రేమను పంచు కోవడం, సేవాభావంతో మానవత్వాన్ని కాపాడుకోవడం ఎలా అన్న విష యాలను క్రీస్తు బోధనలు తెలియచేస్తాయని తెలిపారు. జిల్లా ప్రజలంతా క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని, పరస్పర సహాయార్థంతో, శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ సుఖశాం తులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రజలకు ఏసుక్రీస్తు దీవెనలు ఉండాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.




# ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

## - మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**సూర్య కరీంనగర్**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని, పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టంలో చేసిన సవరణల వల్ల పేదలు, వ్యవసాయ కూలీలు తీవ్రంగా నష్టపోతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.బుధవారం కరీంనగర్లోని బద్దం ఎల్లారెడ్డి భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్రం నిధుల వాటాను 90 శాతం నుంచి 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై భారం మోపడం దారుణమన్నారు. అలాగే అనాథ పిల్లల ఆశ్రమం నిర్వాహకులు గాదె ఇన్నయ్య అరెస్టుపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆయనను వెంటనే విడుదల చేయాలని కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ శతవసంతాల ఉత్సవాల్లో భాగంగా జనవరి 18న ఖమ్మంలో నిర్వహించనున్న ముగింపు సభను విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# శాంతి, ప్రేమ, కరుణకు ప్రతీక క్రిస్మస్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, త్యాగం, కరుణ వంటి మానవీయ విలువలకు ప్రతీక అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలోని డీసెంట్ ఫంక్షన్ హాల్ లో పెద్దపల్లి నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ మతస్తులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ప్రేమ, శాంతి, కరుణకు చిహ్నమైన ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ సోదరులు ‘క్రిస్మస్’ పండుగను అత్యంత వైభవంగా జరుపుకుంటారని అన్నారు. చీకటిని తొలగించి వెలుగును ప్రసాదించేందుకు దైవకుమారుడు భూమిపై అవతరించిన రోజుగా దీనిని పరిగణిస్తారని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రతి పండుగను అందరూ ఐకమత్యంతో కలిసిమెలిసి జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను క్రైస్తవ మత పెద్దలు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు, ఆర్డీవో గంగయ్య, పలు మండలాల తహసీల్దార్లు, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, క్రిస్టియన్ మత పెద్దలు, క్రైస్తవ సోదర సోదరీమణులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంజన్న ఆలయ భూమిల జోలికి వస్తే ఖబర్దార్..

**- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి తో అంజన్న స్వామి మనోభావాలుదెబ్బతీస్తున్నారు. - చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**

**- బండి సంజయ్ దేవుళ్ళ పేరు చెప్పుకొని రెండుసార్లు ఎంపీగా గెలిచారు .**

**- ఆలయ భూములను కాపాడడానికి ఆలయ పరిరక్షణ కమిటీ వేస్తాం..**

**సూర్య మల్యాల**



అంజన్న ఆలయ భూములను కాపాడని చేతకాని కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ విమర్శించారు బుధవారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు గుట్టపైన అటవీశాఖఅధికారులు అంజన్న ఆలయ సీతా రామచంద్ర వారి స్వామి ఆలయం బేతాళ స్వామి ఆలయం ఫారెస్ట్ పరిధిలో ఉన్నాయని హద్దులు నిర్మించిన హద్దులను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ పరిశీలించారు అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంజన్న ఆలయం భూమి ఒక్క సెంటు కూడా పోకుండా కాపాడుతామని అన్నారు ఆలయ భూములను రక్షించడానికి ఆలయ పరిరక్షణ కమిటీ వేస్తానని సూచించారు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ టిటిడి ద్వారా కొండగట్టు లో 90 గదుల సత్రం నిర్మాణాని35 కోట్లు కేటాయించారని అన్నారు మంత్రి కొండ సురేఖ రెండు శాఖల మంత్రిగా ఉన్నారు కొండగట్టు అంజన్న ఆలయానికి వచ్చి వాస్తవాలు తెలుసుకొని అంజన్న భూములను కాపాడాలని అన్నారు జై శ్రీరాం అని, దేవుళ్ల పేర్లు చెప్పుకుని రెండు సార్లు ఎంపీగా గెల్చిన బండి సంజయ్ కొండగట్టు అంజన్న భూముల గురించి ఎందుకు స్పందించడం లేదని పదవులు పొందే వరకు దేవుళ్ల పేర్లు, హిందువుల పేర్లు చెప్పుకుని ఇప్పుడు విస్మరిస్తున్నారని. కేంద్ర మంత్రి బండి సంజయ్ కొండగట్టుకు రండి హిందువు బిడ్డవైతే అంజన్న భూములు కాపాడాలని నెల రోజులైనా ఎందుకు స్పందించలేదో చెప్పాలని అంజన్న ఆలయానికి 500 ఎకరాలు అప్పగించేందుకు చొరవ తీసుకోవాలని బండి సంజయ్ కి అంజన్న భూములు విషయం కనపడడం లేదా అంటూ ప్రశ్నించారు.స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు చిత్తశుద్ధి లేదు పట్టింపు లేదు... ఈ ప్రాంతం వాడు కాదు కాబట్టే ఆయనకు శ్రద్ధ లేదు...జాయింట్ సర్వే పక్కన పెట్టి అంజన్న భూములు వదిలిపెట్టాలి.ఖబడ్దార్ అధికారులారా... అంటూ హెచ్చరించారు బీఆర్ఎస్ హయాంలోనే అంజన్న క్షేత్రంలో అభివృద్ధి మా హయాంలో రూ. వంద కోట్లు మంజురైనా అభివృద్ధి పనులు చేయించలేకపోతున్నారెందుకు శిలాఫలకాలు నువ్వే వేసుకో... రీల్స్ చేసుకో... ఫ్లెక్సీలు కట్టుకో కానీ అబివృద్ధి మాత్రం చేయ్ 1800 కోట్ల నిధులు నా హయాంలో తీసుకొచ్చా... స్థానిక బిడ్డను కాబట్టే కొండగట్టు అభివృద్ధి చేశానన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొండపాకల రామ్మోహన్ రావు ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి సింగల్ విండో తాజా మాజీ చైర్మన్ లు సాగర్ రావు మధుసూదన్ రావు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ తైదల శ్రీలతమార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు ఎండి అజార్ బెజ్జంకి చిన్న దుర్గయ్య పూడూరు చందు త్రినాథ్ దొనకొండ రమేష్ ఉత్తెం గంగాధర్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## ఐఎల్ పిఏ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా మేడిచెలిమెల సుమలత,జాయింట్ సెక్రటరీగా మర్రిపెల్లి గంగాధర్

**సూర్య కోరుట్ల టౌన్**

ఐఎల్ పిఏ జగిత్యాల జిల్లా బాడీ తరపున కోరుట్ల పట్టణంలోని సి.ప్రభాకర్ భవనంలో,ఇటీవల కొత్తగూడెం లో జరిగిన ఐఎల్ పిఏ 5వ తెలంగాణ రాష్ట్ర ఐఎల్ పిఏ వైస్ ప్రెసిడెంట్ గా మేడిచెలిమెల సుమ లత,జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన మర్రిపెల్లి గంగాధర్ లను సన్మాని ంచారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మగ్గిడి నర్సయ్య,జనరల్ సెక్రెటరీ కుంచాల రామకృష్ణ,బొడ్డు నరేష్. సీనియర్ న్యాయవాదులు దయ్య రాజారాం,తుల రాజేందర్ గంగుల రాంగోపాల్, జూనియర్ న్యాయవాదులు అల్లె రాము,బద్రి సృజన్,వంగల శ్రీనివాస్, లావుడియా రాకేష్,వ్యాగ్యారపు అనిల్,చిట్యాల శివ,రొండి రవికుమార్,బద్ధి నర్మద,చింత సూర్యనారాయణ,అల్లె పద్మకళ తదితరులు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు బోధలు శాంతికి మూల కారణం..

**- మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు..**

**సూర్య మెట్పల్లి:-**



క్రీస్తు బోధనలు మానవాళి శాంతికి మూలకారకాలని, యేసుక్రీస్తు ప్రేమ త్యాగం గొప్పవని ఆయన బోధనలు అందరూ అనుసరించదగినవని కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. పట్టణంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. మైనార్టీల సంక్షేమం కోసం బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ ముందస్తుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్టియన్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు సామ్యూల్ నాయక్, ప్రధాన కార్యదర్శి బొద్దూరి సతీష్ కుమార్,దయ నంద్, గసికంటి సామ్యూల్, ప్రభాకర్, ఏలీయా మెంగు,జోసఫ్, గిద్యోన్, యోహాను,ప్రేమానందం, క్రైస్తవులు పాల్గొన్నారు.

## అమృత్ 2.0 పథకంలోని పనులను వేగవంతం చేయాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్**

**సూర్య కోరుట్ల టౌన్**



మున్సిపాలిటీల్లో జనాభా పెరుగుతున్న దృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు ఉండకూడదన్న ఉద్దేశ్యంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమృత్ 2.0 పథకం క్రింద నిధులు మంజూరు చేయగా ఈ పథకం కింద వాటర్ ట్యాంక్ లు, వాటర్ సంప్, పైప్ లైన్లు నిర్మిస్తున్నారు.జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో పనులు కొనసాగుతున్న నేపథ్యంలో బుధవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్ కోరుట్ల మున్సిపల్ పరిధిలో అమృత్ 2.%ా% పథకం క్రింద నిర్మిస్తున్న పనులను మరియు లే అవుట్,బయో మైనింగ్ లో భాగంగా డంప్ యార్డులను పరిశీలించారు.ఈ పరిశీలనలో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ గౌడ్ ,డిప్యూటీ ఈఈ, టౌన్ ప్లానింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ముస్లిం కమిటీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్

**- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య కోనరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముస్లిం కమిటీ ప్రెసిడెంట్ సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో సయ్యద్ ఇమామ్, షేక్ బాషా, శేక్ అబ్దుల్ మెట్టు,జాఫర్ మౌలానా, జిలాని కరీం తో పాటు సుమారు 100 మంది ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరారు.. ఈ సందర్భంగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, ప్యాక్స్ మాజీ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్,నాయకులు బొర్ర రవీందర్,ప్రకాష్ నాయక్,జవ్వాజి అరవింద్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు..

**- క్రైస్తవులకు విందు ఏర్పాటుచేసిన ప్రభుత్వం..**

**సూర్య మెట్పల్లి:-**



పట్టణంలోని మనోహర్ గార్డెన్ లో మంగళవారం రాత్రి ముందస్తు కిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ వేడుకలు అధికారికంగా నిర్వహించారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ ను ఆర్మూర్ నుండి వచ్చిన ముఖ్య ప్రసంగికుడు పాస్టర్ రమేష్ జాన్ తో కలిసి పాస్టర్ లు కట్ చేశారు ఈ సందర్భంగా మత బోధకుడు మాట్లాడుతూ. ఏసు క్రీస్తు సమస్త మానవాళి కోసం బెత్లెహేము గ్రామంలో జన్మించాడని ఆయన ప్రేమ,కరుణ ప్రజలకు పంచి చెడును విడచి సన్మార్గంలో నడవాలని బోధించాడని ఆయన బోధనలు అందరూ ఆచరించాలని సూచించారు. ఏసు ప్రభువు ఆశీర్వాదాలు అందిరిపై ఉండాలని ఆకాంక్షించారు. చిన్నారులు క్రిస్మస్ గీతాలు,నృత్యాలతో సందడి చేశారు.అనంతరం ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రిస్మస్ విందులో క్రైస్తవులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి షాకీర్ సిద్ధికి, కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అవేజ్, క్రిస్టియన్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు సామ్యూల్ నాయక్, ప్రధాన కార్యదర్శి బొద్దూరి సతీష్ కుమార్,దయ నంద్, గసికంటి సామ్యూల్, ప్రభాకర్, ఏలీయా మెంగు,జోసఫ్, గిద్యోన్, యోహాను,ప్రేమానందం, క్రైస్తవులు పాల్గొన్నారు

## అనంతారం లో గొర్లకు నట్టల నివారణ మందుల పంపిణీ.

**సూర్య.ఇల్లంతకుంట**

మండలంలోని అనంతారం లో గొల్ల-కురుమ గొర్రెల పెంపకదారులకు చెందిన గొర్లకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత,వెంకటేశం చేతుల మీదుగా గొర్లకు నట్టల నివారణ మందులను వేసి ప్రారంభించారు. అనంతరం ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ గొర్ల ఆరోగ్యం మెరుగ్గా ఉంటేనే గొర్రెల పెంపకదారుల జీవన భద్రత బలపడుతుందన్నారు.పశువుల ఆరోగ్య పరిరక్షణకు నివారణ చర్యలు ఎంతో అవసరమని,ఇటువంటి కార్యక్రమాలు పెంపకదారులకు ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారిణి పూర్ణ చంద్రిక,ఉప సర్పంచ్ కదం జయంత్,వార్డు సభ్యులు చొప్పరి సాయిలు,ఆక్కెం ఉపేందర్,మల్యాల రాజశేఖర్,గోనపల్లి లావణ్య వెంకటేశం,సిరిపురం రమేష్, జక్కుల తిరుపతి,జక్కుల పర్శయ,గాంతుల ఎల్లయ్య,ఆక్కెం దేవయ్య,దారవేణి మల్లేశం,ఆసరి నాగరాజు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ న్యాయవాదుల నియామకం.

**సూర్య,రాయికల్**



జగిత్యాల జిల్లాలోని పలు కోర్టులలో కేంద్ర ప్రభుత్వం తరపున వాదించడా నికి కేంద్ర ప్రభుత్వ న్యాయశాఖ జగిత్యాల జిల్లాలోని పలు న్యాయవా దులను కేంద్ర ప్రభుత్వం న్యాయవాదులుగా నియమించింది, ఇందులో కేంద్ర ప్రభుత్వ ప్రధాన న్యాయవాదిగా రాయికల్ పట్టణానికి చెందిన చిలుకమర్రి మదన్ మోహన్ నియామకం కాగా అదనపు న్యాయవాదు లుగా అనుమల్ల కృష్ణ హరి,బెజ్జారపు ప్రవీణ్ కుమార్,సుతారి శ్రీనివాస్, జున్ను రాజేందర్ లు నియామకమయ్యారు. వీరు జగిత్యాల జిల్లాలోని పలుకోర్టులలో కేంద్ర ప్రభుత్వం తరపున అన్ని కేసులలో వాదనలు వినిపిస్తారు,ఇట్టి నియామకానికి సహకరించిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామ్ చందర్ రావు, బిజెపి లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు గోకుల్ రామారావుకు ధన్యవాదాలు తెలియజేశారు. రాయికల్ మండల వాసి అయిన చిలుకమర్రి మదన్మోహన్ జిల్లా ప్రధాన కేంద్ర ప్రభుత్వ న్యాయ వాదిగా నియామకమైన సందర్భంగా రాయికల్ పట్టణ శాఖ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి తదితరులు అభినందనలు తెలియజేశారు



## పెరిక కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులుగా ఆంజనేయులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి పట్టణ పెరిక (పురగిరి క్షత్రియ) కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులుగా చుంచు ఆంజనేయులు ఎన్నికయ్యారు. పట్టణ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించి పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కర్రె రాజేశం, ముత్తినేని మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా చుంచు కనకయ్య, కోశాధికారిగా కర్రె ప్రవీణ్, సంయుక్త కార్యదర్శిగా నరెడ్ల రమేష్, మీడియా కార్యదర్శిగా దొమ్మటి రాజేష్, కార్యవర్గ సభ్యులుగా కర్రె రాజు, చుంచు సురేష్, కొట్టె సత్యం, వక్కల రాజు, ఎంబడి గట్టయ్య, దొమ్మటి రాజేందర్, దొమ్మటి మల్లయ్య, కొట్టె లక్ష్మీరాజం, గౌరవ అధ్యక్షులుగా కొట్టె సదానందం, చుంచు మల్లయ్య, కర్రె చంద్రయ్య, గౌరవ సలహాదారుగా కారుకూరి సుధాకర్ నియమితులయ్యారు. ఎన్నికల ప్రక్రియకు పరిశీలకులుగా లగిశెట్టి చంద్రమౌళి, మంద సాయిప్రణీత్ వ్యవహరించారు.

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జీవోను సవరించాలి.

**- జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి.**

**- ఈనెల 27న జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.**

**- టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా.**

**సూర్య, ఇల్లంతకుంట**




అర్హులైన ప్రతి జర్నలిస్టుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు దక్కేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా డిమాండ్ చేశారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం అనంతగిరి రిజర్వాయర్ ఆవరణలో జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. తోలుత సమావేశంలో వివిధ కారణాలవల్ల ఇటీవల మరణించిన జర్నలిస్టులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని ,మీడియా అకాడమీ ను డిమాండ్ చేశారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 252 ద్వారా జర్నలిస్టులకు తీరని నష్టం వాటిల్లుతుందని వెంటనే ప్రభుత్వం జీవో ను సవరించాలని కోరారు. లేనియెడల ఈనెల 27న జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు జిల్లావ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులను ఏకం చేసి నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం అల్లం నారాయణ నేతృత్వంలోని టీయూడబ్ల్యూజే సంఘం ఎల్లప్పుడూ పోరాటం చేసిందనీ, రాబోయే రోజుల్లో జర్నలిస్టుల పక్షాన ఉద్యమాలు చేస్తుందని భరోసా ఇచ్చారు. యూనియన్ సభ్యులకు టియుడబ్ల్యూజే హెచ్ 143 ఐడి కార్డులను అందజేశారు. మండలాల వారిగా సంఘ బలోపేతం ,సభ్యుల సంక్షేమ, హక్కుల సాధన కోసం కలిసికట్టుగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను మండల యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శులు శాలువ లు కప్పి సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సామల గట్టు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా టెంజు అధ్యక్షులు ఇరుకుల్ల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి అజీమ్ లతోపాటు జిల్లా కార్యవర్గం సభ్యులు, ఇల్లంతకుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పైడి రాజు, గుర్రాల మోహన్,బట్టు శ్రీనివాస్ ,బొల్లం పరశురాం, పాల్గొన్నారు.

## ఆర్జీ-3 జీఎంకు సమస్యలపై వినతి పత్రం అందించిన సర్పంచ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు ను బుధవారం రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు జీఎం కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. పలు సమస్యలపై ఆమె వినతి పత్రాలు అందించారు. సెంటినరీ కాలనీ లో స్టేడియంలోని రాంనగర్ వైపు వెళ్లే రహదారిలో మూసివేసిన గేట్ ను తిరిగి తెరిపించాలని ఆమె కోరారు. ఈనెల 31న జీఎం రిటైర్మెంట్ అవుతున్న దృష్ట్యా, ఆయనను సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అల్లి రమేష్, పున్న%శీ% మని తేజ, బొంగురాల రవి,తన్నీరు ప్రదీప్, భోగే సతీష్, ఇజ్జగిరి సంపత్, కెక్కర్ల మోహన్, కెక్కర్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు

## ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి సుధాకరరావు అన్నారు. బుధవారం సెంటినరీ కాలనీలోని సేవా భవన్ నందు టైలరింగ్, మగ్గం వర్క్స్, ఫ్యాషన్ డిజైనింగ్, జ్యూట్ బ్యాగ్ తయారీ, మొదలగు విభాగాలలో నిర్వహిస్తున్న ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి సుధాకరరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. విశిష్ట అతిథిగా కొలిపాక వెంకటలక్ష్మి నాగేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం సింగరేణి సేవా సమితి ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోందని అన్నారు. కావున ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాన్ని సంపాదించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని అన్నారు. గతంలో శిక్షణ పొందిన చాలా మంది మహిళలు, ప్రస్తుతం స్వయం ఉపాధి పొందుతూ, ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై.పి.ఎం. వి.సునీల్ ప్రసాద్, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ పి.రాజేశం, సేవా కార్యదర్శి ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి బి.అరుణ, సేవా సభ్యులు, శిక్షకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.



## పెండింగ్ బకాయిలు చెల్లించాలని ఆశా వర్కర్ల ధర్నా

**సూర్య, కోనరావుపేట**



కొనరావుపేట మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా వర్కర్లు తమ డిమాండ్ల పరిష్కారించా లని కోరుతూ ఆశ వర్కర్లు ధర్నా నిర్వ హించారు. డిసెంబర్ నెలలో నిర్వహిం చే లెప్రసీ సర్వేకు సంబంది,ంచి అదనపు పారితోషికంపై అధికారులు స్పష్ట త ఇవ్వకపోవడంపై నిరసన వ్యక్తం చేశారు. గత మూడేళ్లుగా లెప్రసీ సర్వే తో పాటు పల్స్ పోలియో, స్థానిక ఎన్నికల డ్యూటీలకు సంబంధించిన బకాయిలు నేటికీ చెల్లించలేదని ఈ సంధర్బంగా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఆశా వర్కర్లకు 18 వేలు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర వ్యాప్తంగా అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో సర్వేల విషయంలో ఆశాలు గందరగోళానికి గురవుతున్నారని, అదనపు డబ్బులు చెల్లించకుండా ప్రభుత్వం తమను మోసం చేస్తోందని ఆరోపించారు. వీటితో పాటు పిఆర్సి ఎరియర్స్ విడుదల చేయాలని, ఏఎన్ఎం శిక్షణ పొందిన వారికి పదోన్నతులు కల్పించాలని, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం రూ.50 లక్షల భీమా,రూ.5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని వారు కోరారు. ఆదివారాలు, పండుగ రోజుల్లో సెలవులు ప్రకటించాలని, పని భారం తగ్గించి ఆసుపత్రుల్లో ప్రత్యేక రెస్ట్ రూమ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ ధర్నాలో 40 మంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సుద్దాల సర్పంచ్

**- అంబేద్కర్ కాలనీ స్వంత నిధులతో నూతన వాటర్ ప్లాంట్**

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండలం సుద్దాల లో అంబేద్కర్ కాలనీ ప్రజల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం దిశగా సర్పంచ్ కుంటెల్లి నాగరాజు కీలక అడుగు వేశారు. గ్రామంలోని వాటర్ ప్లాంట్ దూరంగా ఉండడంతో వృద్ధులు, మహిళలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి సొంత డబ్బుతో కొత్త వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తా అని ఇచ్చిన మాటను కార్యరూపంలోకి తెచ్చారు. ఈ సందర్భంగా 1లక్ష 50 విలువైన నూతన వాటర్ ప్లాంట్ సామాగ్రిని కొనుగోలు చేసి, ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. గ్రామ పెద్దల సలహాలు, సూచనలతో పనులు ప్రారంభించగా, అంబేద్కర్ కాలనీ ప్రజల్లో ఆనందం వెల్లివిరిశాయి. సర్పంచ్ నాగరాజు ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీరామోజు సాయి, వార్డు సభ్యులు వంగాల ప్రణీత, వడ్లూరి జనవ్వ, ఎరవెల్లి విజయ్, కుంటెల్లి జమున, బుర్ర రమేష్, ఉప్పుల మమత, బాధవేణి కనుకులు, నీరటి వంశీ, మాసం బాబు, సెక్రటరీ అభిలాష్, నాయకులు కాశవేణి మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ పాలకవర్గంను సన్మానించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామ పంచాయతీ పాలకవర్గం ను,సర్పంచ్ నీరేటి శ్రీనివాస్,ఉపసర్పంచ్ సాయిరెడ్డి,వార్డ్ సభ్యులు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులందరినీ జీవన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. సర్పంచ్ నీరేటి శ్రీను మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో జీవన్ రెడ్డి ఎన్నో ముఖ్యమైన పనులు చేశారని, భవిష్యత్తులో కూడా సహకారం కొనసాగాలని కోరారు. అనంతరం మాట్లాడిన జీవన్ రెడ్డి ఇటిక్యాల గ్రామానికి తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ, గ్రామ ప్రగతిలో తన వంతు పాత్ర ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామస్తుల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేస్తుంది అని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో వార్డ్ సభ్యులు,గ్రామ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ 4వ సాధారణ సమావేశం

**- చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్.**

**సూర్య, బోయినపల్లి..**



మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నాల్గవ సాధారణ సమావేశం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించరు. పాలకవర్గం పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, బోయినపల్లి సర్పంచ్ నల్ల మోహన్ , డైరెక్టర్ లు మెరుపుల మహేష్, గుడి శేఖర్ రెడ్డి, నిరటి ప్రదీప్, బాలాగోని వెంకటేష్, అద్దంకి రమేష్, రోమల అజయ్, మార్కెట్ కార్యదర్శి పి రమణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నూతన సర్పంచులకు సన్మానం

**సూర్య, ముత్తారం**



బిఆర్ఎస్ పార్టీ నూతన సర్పంచులకు సన్మానం. ముత్తారం మండలంలోని ముత్తారం హెడ్ క్వార్టర్ లో నూతనంగా ప్రమాణస్వీకారం చేపట్టిన సర్పంచ్ సుదాడి రవీందర్ రావు ను,ఓడెడ్ సర్పంచ్ పోతిపెద్ది కవిత-కిషన్ రెడ్డి ని,లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమౌళి,ఖమ్మంపెల్లి సర్పంచ్ నక్క రాజేశ్వరి-రాజయ్య ను బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్, నిమ్మతి రమేష్, అడ్డూరి భాస్కర్, నరెడ్ల రమేష్, జంగ వెంకటరెడ్డి, నీరటి రవి, ఊట్ల శ్రీను, లక్కారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య

**సూర్య, గంభీరావుపేట**



ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఇంట్లో ఉరివేసుకొని ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన.. ఈరగారి మురళి (42) కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇంటి మరమ్మతుల కోసం ఓ ప్రైవేట్ ఫైనాన్సులో ఐదు లక్షల అప్పు తీసుకున్నాడు. కూలీ దొరకక అప్పు తీర్చలేక ఆర్థిక ఇబ్బందులతో మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాడుతో ఉరి వేసుకున్నాడు. మృతుడికి భార్య దేవా, కొడుకు చరణ్, కూతురు వర్ష ఉన్నారు. తన భర్త ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెంది చనిపోయాడని మృతుడి భార్య ఈరగాని దేవా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ పి అనిల్ కుమార్ తెలిపారు.

## గొర్రెలకు నట్టల నివారణ మందు పంపిణీ.

**సూర్య, ఎలిగేడు**



ఎలిగేడు మండల రాములపల్లిలో బుధ వారం గ్రామ సర్పంచ్ సిద్ధ తిరుపతి గారి ఆధ్వర్యంలో 1250 జీవాలకు( గొర్లు మేకలు ) నట్టల నివారణ మందులు తాగిపించినట్లు పశువైద్యాధికారిని ఝాన్సీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 31వరకు అన్ని గ్రామాలలో నటల నివారణ మందులు జీవాలకు వేయడం జరుగుతుందన్నారు. ఈఅవకాశాన్ని రైతుల ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామవార్డు సభ్యులు, గోపాలమిత్ర సమ్మయ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం - పెన్షనర్లకు పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

**- టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్ డిమాండ్**

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ పట్టణంలోని కలెక్టరేట్ ముందు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ సమితి మరియు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమాన్ని రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోహెడ చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహించినారు. ఇట్టి నిరాహార దీక్షలో పాల్గొన్న తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ, మార్చి 2024 నుండి పదవి విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లు అందరికీ ఇప్పటివరకు పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించకపోవడం గర్హించదగిన చర్య అన్నారు. పెన్షనరీ బెనిఫిట్స్ అందలేదన్న ఆవేదనతో కోర్టుకు వెళ్లిన పెన్షనర్ల అందరికీ కాకుండా పై రవి ద్వారా కొంతమందికి మాత్రమే నిధులు మంజూరు చేయడము మూలంగా మనస్థాపానికి గురైన పెన్షనర్స్ ఆత్మహత్యలకు గురికావడం పెన్షనర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వ దమన నీతికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పెన్షనర్ల మనోవేదనను గమనించి వారు మానసికంగా, శారీరకంగా కృంగిపోకుండా ఎలాంటి ఆలస్యం లేకుండా పెన్షనర్లు అందరికీ పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. లేనియెడల పెన్షనర్ల పక్షాన టా ప్ర తరఫున తాము రాష్ట్ర మంతటా నిరవధిక ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. ఈ రిలే దీక్ష కార్యక్రమంలో టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ కోశాధికారి ఇరువంటి తిరుమలయ్య, టాప్ర నాయకులు నల్ల ప్రభాకర్ రెడ్డి, అరుకాల చంద్రమౌళి, తుమ్మ పోచ మల్లు, పుల్లెల మల్లయ్య తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని వ్యక్తపరచినారు.

## ఘనంగా తపాల ఉద్యోగి సింగిరెడ్డి నరసింహారెడ్డి పదవీ విరమణ.

**సూర్య. ఇల్లంతకుంట.**

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని, ఉద్యోగి పదవిలో చేరిన నాటి నుండి పదవి విరమణ పొందేంతవరకు ప్రతిరోజు శ్రమిస్తూ ఉంటాడని, ఇల్లంతకుంట మాజీ ఎంపీపీలు ఉట్కూరు వెంకటరమణారెడ్డి ,గుడిసె ఐలయ్య లు అన్నారు. బుధవారం మండలంలోని ముస్కాని పేట గ్రామానికి చెందిన తపాల బ్రాంచ్ ఉద్యోగి సింగిరెడ్డి నరసింహారెడ్డి పదవీ విరమణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డితో కలిసి పదవి విరమణ పొందుతున్న సింగిరెడ్డి నరసింహారెడ్డి ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ వెన్నమనేని జగన్మోహన్ రావు, మాజీ డైరెక్టర్ కోమటిరెడ్డి చిన్న నరసింహారెడ్డి,తో పాటుగా పోస్టాఫిస్ అధికారులు, సిబ్బంది, నాయకులు, ముస్కానిపేట గ్రామస్థులు పాల్గొన్నారు.



## పెంబట్ల సర్పంచ్ ను సన్మానించిన మండల ఆర్యవైశ్య సంఘం.

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామ సర్పంచ్ కోలపాక రాధ రాజులను బుధవారం సారంగాపూర్ బీర్పూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వాసవి మాత ఆలయ సభ్యులు సన్మానించారు. మండల ఆర్యవైశ్య ఫౌండర్ చైర్మన్ మర్యాల రాజన్న ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ కొలపాక రాదారాజు తో పాటు ఉప సర్పంచ్ మైదం ప్రభాకర్, వార్డు సభ్యులు తేలు విజయ, దొంగ జ్యోతి, ముద్దం చిరంజీవి, మంగళపల్లి లచ్చం, తోట మల్లయ్య లను శాలువ కప్పి సన్మానించారు. అలాగే సారంగాపూర్ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులకు మర్యాల రాజన్న 10000వేల రూపాయలు, నూతన పాలక మండలి 5000 వేల రూపాయలు అందజేశారు, ఈ కార్యక్రమంలో మర్యాల లక్ష్మణ్, మర్యాల శేఖర్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకుడు బొడ్డుపల్లి శేఖర్, గ్రామపంచాయతీ సిబ్బంది శ్రీకాంత్, దొంగ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు

## పశువులకు నట్టల నివారణ మందు పంపిణీ

**సూర్య ఎండపల్లి**

మండలంలోని కొత్త పేట గ్రామంలో గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి అలాగే పడకల్ గ్రామంలో సర్పంచ్ బెడ్డల ప్రవీణ్, పశువైద్యాధికారి మనోజ్ కుమార్ పర్యవేక్షణలో రైతులతో కలిసి కొత్తపేట గ్రామంలో 956 గొర్రెలు 313 మేకలకు అలాగే పడకల్ గ్రామంలో 401 గొర్రెలు అలాగే 118 మేకలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ గొర్రెలు,మేకలు ఉన్న రైతులు తప్పనిసరిగా ఈ మందును వేయించాలని, దీని ద్వారా నట్టలను నివారించుకోవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ మనోజ్ కుమార్,లైవ్ స్టాక్ అసిస్టెంట్ రాజేందర్, లక్ష్మి, నవీన్, సోన వేణి గంగమల్లు, పెద్ది మల్లేశం కొమరయ్య, బెండి మల్లేశం , అరిగెల గంగయ్య,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బండి సంజయ్ మర్యాద పూర్వకంగా కలిసిన గూడెపల్లి సర్పంచ్.

**సూర్య. ఇల్లంతకుంట**



కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను మండలం లోని గూడేపల్లి సర్పంచ్ గా నూతనంగా గెలిచిన గూడెల్లి స్వప్న భాస్కర్ లు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నూతనంగా ,బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గూడెల్లి స్వప్న భాస్కర్ ను శాలువాతో సత్కరించి సన్మానించారు. గూడెపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. బిజెపి బలపరిచిన అభ్యర్థులకు ఆయన తన నిధులనుండి రూ.10 లక్షలు కేటాయిస్తానని చెప్పిన విషయంను గుర్తు తెచ్చారు.

## నట్టల నివారణ మందులు సద్వినియోగం చేసుకోవాలి.

**- జివాలకు మందులు వేస్తున్న నర్మాల సర్పంచ్ రాజబోయిన అర్చన, పశు వైద్యాధికారి రామానుజాదాస్**

**సూర్య గంభీరావుపేట**



మేకలు గొర్రెలకు ఉచిత నట్టాల నివారణ మందులు పంపిణీ కార్యక్రమాన్ని పశువుల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని నర్మాల సర్పంచ్ రాజబోయిన అర్చన, కోళ్ల మద్ది సర్పంచ్ దిలీప్ కుమార్ పశు వైద్యాధికారి రామానుజాదాస్ కోరారు. గంభీరావుపేట మండలం నర్మాల, కోళ్ల మద్ది గ్రామాలలో బుధవారం ప్రజాప్రతినిధులతో కలిసి కలిసి కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయా గ్రామాలకి చెందిన గొర్రెల మేకల పెంపకం దారులైన మల్లయ్య రాజు నరసింహులు స్వామి చంద్రం బాలయ్య వెంకటిలకు చెందిన దాదాపు 800 జీవాలకు ఉచితంగా నట్టల నివారణ మందులను వేశారు. ఈ కార్యక్రమంలోకోళ్ల మద్ది ఉప సర్పంచ్ ఛత్రబోయిన లక్ష్మణ్ నాయకులు ఆంజనేయులు పశు వైద్య సిబ్బంది భానుచందర్ పలువురు రైతులు పాల్గొన్నారు.

## సీతారామ దేవాలయంలో కుంకుమ పూజ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీయర్ స్వామి మాట్లాడుతూ ధనుర్మాస కాలంలో భక్తులు కోరుకున్న కోరికలను భగవంతుడు తీర్చడానికి సిద్ధంగా ఉంటాడని, ఈ మాసంలో సూర్యుడు ధనస్సు నుండి మకర రాశిలోకి వస్తాడని అన్నారు. లక్ష్మీ కటాక్షం కోసం మహిళలు కుంకుమ పూజ చేయడం చాలా శ్రేష్టమని ఆయన అన్నారు. మనస్ఫూర్తిగా చిత్తశుద్ధితో చేసిన ఏ పూజలైనా భగవంతునికి చెందుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీధరా చార్యులు, వామనా చార్యులు, సంజయా చార్యులు, సంతోషాచార్యులు, నిఖిలాచార్యులు, సుదర్శనా చార్యులు, వికాస తరంగిణి అధ్యక్షుడు యతిపతి అరుణ, ఆలయ కమిటి చైర్మన్ క్యాస చక్రాధర్, కమిటి సభ్యులు శ్రీహరి, మహాదేవ్, శ్రవణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం

**సూర్య ధర్మారం**

యోగాసనాలలో గోల్డ్ మెడల్ సాధించిన బొమ్మవరం వేణుగోపాల్ రావు ఘనంగా సన్మానించారు. ఇండియన్ యోగ స్కూల్ మంచిర్యాల్ జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ లెవెల్ యోగా ఛాంపియన్షిప్ 2025 రాష్ట్రస్థాయి పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన బొమ్మ వరం వేణుగోపాల్ రావును ధర్మారం సలాంద్రీ వాకర్స్ అసోసియేషన్ ధర్మారం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ దేవి రాయలింగు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో 108 సూర్య నమస్కారాలు, నాలుగు యోగాసనాలు వేసి రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం ధర్మారం వాకర్ కు గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసి యేషన్ అధ్యక్షుడు బొల్లి స్వామి, కాంగ్రెస్ నాయకులు దేవి జనార్ధన్, వడ్నాల శంకరయ్య, కుంట రాజు, దేవి పోచయ్య, వార్డు సభ్యులు సాధ వెంకటేశం, కొత్తపల్లి వాసు, పడకల్ మాజీ సర్పంచ్ కంది విష్ణుమూర్తి, మాజీ ఉపసర్పంచ్ సలాది చంద్రయ్య, రాజేందర్, గుండేటి శ్రీనివాస్, ఐత లక్ష్మణ్, సది తదితరులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఘనంగా దంత వైద్యుల దినోత్సవం

**సూర్య కరీంనగర్**

స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో దంత వైద్యుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆరోగ్యమే మహాభాగ్యమని, మంచి ఆరోగ్యం ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. దంత వైద్యులు సమాజానికి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని, ముఖ్యంగా కరోనా కాలంలో వారు చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దంత ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా దంత వైద్యులు డా. వామన్ రావు, డా. రవికుమార్, డా. మురళి, డా. జయకృష్ణ రావు, డా. వినయ్ కుమార్, డా. శశివదన, డా. సౌజన్యలను ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

**- ముకుంద రెడ్డి**

**సూర్య, హుజురాబాద్**



ప్రస్తుత కాలంలో వినియోగదారులు వివిధ రకాల వ్యక్తులచే మోసాలకు గురవుతున్నారని, వారికి వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండడం మంచిదని వినియోగదారుల మండలి హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు అనుమల్ల ముకుంద రెడ్డి అన్నారు. బుధవారం జాతీయ వినియోగదారుల దినోత్సవ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో ఆయన మాట్లాడుతూ... వస్తువులు కొన్నప్పుడు మోసపోకుండా ఉండాలంటే వినియోగదారులు కొన్ని జాగ్రత్తలు పాటించాలని, దాని నాణ్యత ధర తయారైంది ఎప్పుడో అనే విషయాలు పరిశీలించాలని అన్నారు. కొనుగోలు చేసే ప్రతి వస్తువుకు రసీదు తీసుకోవాలని, రసీదు లేకపోతే కోర్టులో వాదనకు బలం ఉండదని ఆయన అన్నారు. మార్కెట్ లో వ్యాపారస్తులు చేసే మోసాలను వినియోగదారులు ఉండడానికి కేంద్ర ప్రభుత్వం 1986లో వినియోగదారుల రక్షణ చట్టం తీసుకుని వచ్చిందన్నారు. ఈ చట్టం వల్ల ఏ వస్తువు కొన్న విక్రయిదారుడుకి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. కంపెనీ వల్ల, వ్యాపారి వల్ల మోసపోయినప్పుడు ముందుగా సంస్థకు ఫిర్యాదు చేయాలని, స్పందన లేకపోతే వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేయాలన్నారు. హుజురాబాద్ డివిజన్ లో వినియోగదారులకు ఎలాంటి సహాయ సహకారాలు తాము అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

# అత్యవసర వైద్య సేవల కోసం 108 అంబులెన్స్

## - మచ్చుపేటలో 108 అంబులెన్స్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**సూర్య ముత్తారం**

అత్యవసర వైద్య సేవల కోసం 108 అంబులెన్స్. వేగవంతమైన అత్యవసర వైద్య సహాయం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 108 అత్యవసర సేవలను అందుబాటులో ఉంచుతుందని బుధవారం మచ్చుపేటలో, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రమాదాలు, అకస్మాత్తు అనారోగ్యాలు, గర్భిణీ స్త్రీల అత్యవసర పరిస్థితుల్లో 108 సేవలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ఆధునిక సాంకేతికతతో కూడిన అంబులెన్సులు, శిక్షణ పొందిన సిబ్బందితో 108 సేవలను మరింత బలోపేతం చేస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం తక్షణ వైద్య సేవలు అందేలా ఈ వ్యవస్థను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. 108



సేవలను అవసరమైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మంత్రి ప్రజలను కోరారు. అనంతరం మచ్చుపేటలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దుండె రాజేశం చనిపోగా ఆయన విగ్రహావిష్కరణలో పాల్గొని విగ్రహ ఆవిష్కరణ చేశారు. మంచుపేట గ్రామంలో పలు మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు, ఆర్డీవో సురేష్, తాహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, డిఎంహెచ్వో ప్రమోద్ కుమార్, ముత్తారం ప్రభుత్వ వైద్యాధికారి అమరేంద్రరావు, సంబంధిత శాఖాధికారులు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జెడ్పిటిసి సభ్యుడు నాగినేని జగన్ మోహన్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, డైరెక్టర్లు బుచ్చం రావు, మచ్చుపేట సర్పంచ్ సిలివేరు జ్యోతి లక్ష్మణ్, మహిళా మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్, ముత్తారం మాజీ సర్పంచ్ రజిత రఫీ డాక్టర్ చారి, మచ్చుపేట ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ పాల్గొన్నారు.



# ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సార్పంచులు సద్వినియోగం చేసుకోవాలి

## - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య-కథలాపూర్**



ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సార్పంచులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుదవారం మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచు, ఉప సర్పంచు,పాలక వర్గం ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పల్లెలే దేశానికి పట్టు కొమ్మలని, గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు పోతే దేశం మరింత ముందు కు వెళుతుందని పేర్కొన్నారు. మండల నూతన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రి గా పని చేసిన కాలంలో డిల్లి నుండి పంచాయితీ లకు నేరుగా నిధులు వచ్చేలా చేశారని గుర్తు చేశారు. కలికోట సూరమ్మ చెరువు పనులు శరవేగంగా జరుగుతున్నాయని, కుడి ఎడమ కాలువ భూ సేకరణ నిధులు భూములు కోల్పోయిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన నూతన సర్పంచు న్యావనంది శేఖర్, ఉప సర్పంచి ప్రసాద్, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్రా నారాయణ రెడ్డి, సర్పంచులు నాయిని గౌతమి – మహేష్, కుంటాల లక్ష్మి – నరేష్, ముదాం రవి, బూపర్లి రాజగంగరాం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, పి సి సి కార్యవర్గ సభ్యుడు తోట్ల అంజయ్య,పార్టీ సీనియర్ నాయకులు చెదలు సత్య నారాయణ, కల్లెడ గంగాధర్, వెలిచాల సత్య నారాయణ, వెగ్యారపు శ్రీహరి,జవ్వాజి రవి, పులి హరి ప్రసాద్, ఆకుల శంకర్, వర్ధినేని లింగారావ్, బజాజ్ మహేష్ తదితరులు అన్నారు.

# వాటర్ ప్లాంటును పునరుద్ధరించాలి

## - మున్సిపల్ కమిషనర్‌కు బీజేపీ నేత రేగుల శ్రీకాంత్ వినతి

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణం లోని భగవంతరావు నగర్ 27వ వార్డులో మూతపడ్డ వాటర్ ప్లాంటును పునః ప్రారంభించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు రేగుల శ్రీకాంత్ బుధవారం మున్సిపల్ కమిషనర్ జి అన్వేష్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రేగుల శ్రీకాంత్ మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా గత కొద్ది రోజులుగా వాటర్ ప్లాంటులో మోటార్ సమస్య, కరెంట్ బిల్లు బాకీలు, ప్యూరిఫైడ్ మిషన్ పనిచేయకపోవడంతో మూతపడిందని తెలిపారు. వాటర్ ప్లాంట్ మూతప డడంతో స్థానిక ప్రజలకు నిరుపయోగంగా మారి త్రాగునీటి సమస్య ఏర్ప డిందని అన్నారు. త్రాగునీటి కొరకు సుదూర ప్రాంతాలలో ఉన్న ఇతర ప్రైవేట్ వాటర్ ప్లాంట్లకు వెళ్ళాల్సి వస్తుందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు పడాల్సి వస్తుందన్నారు. వార్డులో నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్లాంటులో సమస్యలను పరిష్కరించి, వినియోగంలోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లక్ష్మీరాజం, స్థానిక ప్రజలు వెంకట స్వామి, ఆకాష్ తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి మంత్రి వివేక్ పరామర్శ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంటకు చెందిన కోల రాజం ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని బుధవారం రాత్రి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి పరామర్శించారు. రాజం మనువడు కాంగ్రెస్ నాయకుడు కోల అనిల్‌ను పరామ ర్శించి ఓదార్చారు.రాజం చిత్రపటం వద్ద మంత్రి నివాళులర్పించారు.మంత్రి వెంట సర్పంచ్ గోగు రాజయ్య, కాంగ్రెస్ నాయకులు సజ్జాద్, గంగుల సంతోష్, గ్రామస్తులు, నాయకు ఉన్నారు.

# ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేలా ప్రణాళికాబద్ధంగా పనులు నిర్వహించాలి

## - ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) బి. వెంకన్న

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేలా ప్రణాళికాబద్ధంగా పనులు నిర్వహించాలని సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) & చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బదావత్ వెంకన్న జాదవ్ అన్నారు.సత్తుపల్లి లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) & చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బదావత్ వెంకన్న జాదవ్ పర్యటించి జలగం వెంగళరావు (జెవిఆర్) ఓపెన్ మైన్ను సందర్శించి, విస్తృతంగా పరిశీలించారు. ఉపరితల గని లో జరుగుతున్న బొగ్గు తవ్వకాలు, ఉత్పత్తి లక్ష్యాల పురోగతి, యంత్రాల పనితీరు, బొగ్గు రవాణా విధానం, భద్రతా నిబంధనల అమలు, కార్మికుల పని పరిస్థితులు అంశాలు వంటి పలు ముఖ్య విషయాలను అధికారులతో కలిసి సవివరంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) & చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బదావత్ వెంకన్న జాదవ్ మాట్లాడుతూ భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేలా ప్రణాళికాబద్ధంగా పనులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. పారదర్శకత, క్రమశిక్షణ పాటిస్తూ సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి జనరల్ మేనేజర్ శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లతో ప్రజల జీవితాల్లో వెలుగులు

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య,వేములవాడ**



వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల కలలు సాకారం అవుతున్నాయని అన్నారు.ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం వల్ల ప్రజల జీవితాల్లో వెలుగులు పూస్తున్నాయని, ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

# రాయికల్ పెద్ద చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని పెద్ద చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు రాయికల్ ఎస్సై సుధీర్ రావు తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం రాయికల్ పెద్ద చెరువులో గుర్తు తెలియని శవమ్ ను గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడం తో వారు సంఘటన స్థలానికి చేరుకొని పరీక్షించగా, మృతదేహం పూర్తిగా చెడిపోయి గుర్తు పట్టలేని విధంగా ఉండడంతో, రెవెన్యూ అధికారులు ఆర్.ఐ.దేవదాస్ వచ్చి శవ పంచనామా నిర్వహించి,మృత దేహం కుడి చేతి పై మల్లిక్,మల్లేష్,ఛాతి పై అమ్మ నాన్న అని పచ్చ బొట్టు పొడిసి ఉందని, మృతుడి వయస్సు అందదా 35 సంవత్సరాలు ఉంటాయని,ఆర్.ఐ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సుదీర్ రావు తెలిపారు.

# తల్లిదండ్రులు మందలించారని యువతీ ఆత్మహత్య

**సూర్య ధర్మపురి**



తల్లిదండ్రులు మందలించారని యువతి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ధర్మపురి మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ధర్మపురి మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన నూతికట్ల రాజన్నకు ఇద్దరు కొడుకులు ఒక కూతురు సంతానం. కూతురు నీరజ (20) చిన్నప్పట్నుంచి ఇంట్లో ఏ పని చేయకుండా మారాం చేస్తూ ఉండేది. గత బుధవారం ఇంట్లో ఏదో చిన్న పని చేయమంటే చేయలేదు. అప్పుడు కోపంతో తల్లిదండ్రులు నువ్వు ఇలా ఏం పని చేయకుంటే ఎలా అని మందలించినందుకు క్షనికావేశంలో ఇంట్లో అందుబాటులో ఉన్న తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. వెంటనే కుటుంబ సభ్యులు నీరజని ఆసుపత్రికి తరలించారు. కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ హాస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రోజున రాత్రి 11 గంటల ప్రాంతంలో మృతి చెందింది. మృతురాలి తండ్రి రాజన్న ధర్మపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

# రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సులు

**సూర్య, వేములవాడ**




వేములవాడ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కార్యాలయం వద్ద, అలాగే నాంపల్లి గ్రామంలో బుధవారం ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సుల్లో ఆయిల్ పామ్ పంట యొక్క ప్రాధాన్యత, ఉపయోగాలు, సాగు విధానాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు తదితర అంశాలపై రైతులకు విస్తృతంగా వివరించారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులకు కలిగే లాభాలు, దీర్ఘకాలిక ఆదాయ అవకాశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారులు పెద్ద సంఖ్యలో విచ్చేసిన రైతులు కు సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి శరత్ బాబు, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, పీఏసీఎస్ ఇంచార్జి చైర్మన్ రమాదేవి, మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్, వేములవాడ రూరల్ మండల వ్యవసాయ అధికారి వినీత, పీఏసీఎస్ సీఈవో లక్ష్మణ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

# సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు అందించాలి

## -కోల్ ఇండియా డైరెక్టర్ కి వినతిపత్రం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అందించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కోల్ ఇండియా డైరెక్టర్ (ఐఆర్/పీఎం)వినయ్ రంజన్ కి మెమోరండం అందచేశారు. కలకత్తాలోని కోల్ భవన్ లో సింగరేణి లో పనిచేసే అన్ని డిపార్ట్మెంట్ కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని, హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయించాలని, 2013 జనవరి నెలలో కోల్ ఇండియా యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు హైపర్ కమిటీ వేతనాలు చెల్లించాలని సర్క్యులర్ విడుదల చేయడం జరిగిందని, కానీ నేటికీ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో



కాంట్రాక్టు కార్మికులకు నేటికీ అమలు కావడం లేదని తెలిపారు. కోల్ ఇండియా లో పర్మినెంట్ కార్మికులకు చేసిన ఒప్పందాలు యధావిధిగా అమలైనప్పు డు హై పవర్ కమిటీ వేతనాలు ఎందుకు అమలు కావడం లేదో చెప్పాలని నిలదీయడం జరిగింది. కాంట్రాక్టు కార్మికుల వేతనాల పైన సింగరేణిలో జాతీయ కార్మిక సంఘాలు, జే.బీ.సీ.సీ.ఐ సంఘాలు. కాంట్రాక్టు కార్మికుల వద్ద మీటింగ్ లు పెట్టి మీ వేతనాలు పెంచుతామని హామీలు ఇవ్వడం, గొప్పలు చెప్పుకోవడం తప్ప, సింగరేణి యాజమాన్యం పైన, కోల్ ఇండియా యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావడం లేదు. కాంట్రాక్టు కార్మికుల వేతనాల గురించి హక్కులు, సౌకర్యాల గురించి ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా కోల్ ఇండియా యాజమాన్యం చొరవ తీసుకొని సింగరేణి లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఈ నరేష్ (ఐఎఫ్టీయూ), రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి.బ్రహ్మానందం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న, జే సీతారామయ్య, గౌని నగేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. సంజీవ్, మోతుకూరి మల్లికార్జున్, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు అండగా చల్మెడ ఆరోగ్య భీమా

## - ఆత్మీయ భరోసా కల్పించిన బీఆర్ఎస్ నాయకత్వం

**సూర్య, కోనరావుపేట**

వేములవాడ నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్ సోదరులకు చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన కేంద్రం ఆశాజ్యోతి వెలిగించింది. ప్రమాద భీమాతో కేటీఆర్ ముందడుగు వేయగా, "ఆటో డ్రైవర్ల కోసం నేనున్నాను" అంటూ బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆరోగ్య భీమా అందించి వారి కుటుంబాల్లో ఆనందాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోనరావుపేట మండల కేంద్రంలో మండలంలోని ఆటో డ్రైవర్ సోదరులకు బుధవారం ఆరోగ్య భీమా కార్డులను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాల్యాల దేవయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల అబద్ధపు ప్రచారాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, మహిళలకు ఉచిత బస్సుల పేరుతో ఆటో



డ్రైవర్ల జీవనోపాధికి తీవ్ర దెబ్బ తీసిందని విమర్శించారు. నెల నెల వాయిదాలు కట్టలేని స్థితికి ఆటో డ్రైవర్లు చేరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ల కష్టాన్ని గుర్తించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గొప్ప ఆలోచనతో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో డ్రైవర్లకు ఉచిత ప్రమాద భీమాను బీఆర్ఎస్ పార్టీ తరఫున అందజేశారని గుర్తు చేశారు. ఇటీవల తెలంగాణ భవన్లో నిర్వహించిన "ఆత్మీయ భరోసా" కార్యక్రమంలో పలువురు ఆటో డ్రైవర్ సోదరులకు గ్రూప్ ఇన్సూరెన్స్ కార్డులు అందజేశారని తెలిపారు. ఈ భరోసాకు మరింత బలమిచ్చేలా, ఆటో డ్రైవర్ సోదరుల ఆరోగ్యం కాపాడాలనే దృఢ సంకల్పంతో వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మీనరసింహారావు చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ ద్వారా జనరల్ హెల్త్ ఇన్సూరెన్స్ అందించి, ఆత్మీయ భరోసా నింపారని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి,బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మాల్యాల దేవయ్య, నాయకులు ప్రతాప్ రెడ్డి,వంశీ రావు,కోలా శ్రీనివాస్ గౌడ్,బొల్లారం తిరుపతి, శ్రీనివాస్ గౌడ్,యాస రాజం ,శ్రీనివాసరావు, మాదాసు భూమయ్య,రత్నాకర్ రెడ్డి,ఆటో యూనియన్ నాయకులు బాపురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో బేడ బుడగ జంగాలు రాణించాలి

**సూర్య, సిరిసిల్ల టౌన్**



బేడ బుడగ జంగాలు అనాదిగా అణిచివేతకు గురయ్యాయని,ప్రస్తుత సమాజంలో సామాజిక, విద్య, ఆర్థిక,రాజకీయ రంగాలలో బేడ బుడగ జంగాలు ముందుండి రాణించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా బేడ బుడగ జంగాల కమిటీ నాయకులు డొక్క రాజేష్ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో సర్పంచ్,వార్డు మెంబర్ స్థానా ల్లో సుమారు 50 మంది బేడ బుడగ జంగాల కులానికి చెందిన అభ్యర్థులు పోటీ చేయగా గెలిచినా,ఓడిన అనే తారతమ్యం లేకుండా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బుధవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బేడ బుడగ జంగాల కమిటీ నాయకులు డొక్కా రాజేష్, హనుమంతు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎన్నికల్లో పోటీలో నిలిచిన 50 మంది బేడ బుడగ జంగాల అభ్యర్థులకు శాలువా కప్పి,పూలమాలలు వేసి,జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డొక్క రాజేష్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా బేడ బుడగ జంగాలకు చెందిన కులస్తులు సుమారు 50 మంది ఎన్నికల పోటీలో ఉత్సాహంగా నిలిచారని అన్నారు.గెలిచిన, ఓడినప్పటికీ ఉత్సాహంగా ఎన్నికల్లో బరిలో నిలవడం పట్ల వారిని అభినందించారు.రానున్న ఎన్నికల్లో బేడ బుడగ జంగాలు అవకాశం వచ్చిన చోట బరిలో నిలవాలని,బరిలో నిలిచిన బేడ బుడగ జంగాల అభ్యర్థులను గెలిపించడం కోసం తోటి బేడ బుడగ జంగాల కులస్తులు ముందుండి కృషి చేయాలన్నారు.ప్రభుత్వం బేడ బుడగ జంగాల అభ్యున్నతికి కృషి చేయాలని,అన్ని రంగాల్లో బేడ బుడగ జంగాలకు సముచిత న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విభూది హన్మంతు, అనరాశి జలంధర్,చింతల రంగయ్య,వానరాశి అశోక్,చింతం శంకర్,చింతం పోశెట్టి,కడమంచి శేఖర్,మ్యాకల మహేష్,విభూది రవి,అనరాశి రమేష్ తదితరులున్నారు.

## 7వ తేదీ లోపు తోటమాలి కాంట్రాక్టు కార్మికులకు జీతాలు చెల్లించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే తోటమాలి కాంట్రాక్టు కార్మికులకు సర్క్యులర్ ప్రకారంగా ప్రతి నెల 7వ తేదీ లోపు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్ టీయూ) ఆధ్వర్యంలో ఆర్జీ-2 డివిజన్ జిఎం కార్యాలయంలో ఎస్ఓటు జిఎం ఏం.రాముడు కి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు ప్రతి నెల 7వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని సింగరేణి డైరెక్టర్ ఇచ్చిన సర్క్యులర్ ను అమలు చేయడం లేదన్నారు. తోటమాలి కాంట్రాక్టర్ 24వ తేదీ వచ్చినప్పటికీ కూడా సింగరేణి తోటమాలి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదన్నారు. సంబంధిత అధికారులు మరియు కాంట్రాక్టర్ నిర్లక్ష్య మూలంగా తోటమాలి కార్మికులు మా జీతాలు ఇంకా పడటం లేదని లబోదిబో మొత్తుకుంటున్నారని అన్నారు. సింగరేణి సర్కులర్ ప్రకారం గా వేతనాలు వేయాలని కాంట్రాక్టర్ కు చెప్పినప్పటికీ కూడా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. యూనియన్ కార్మికులు అడిగితే నాకు సంబంధిత అధికారులు సక్రమంగా జీతాలు కొట్టడం లేదని, బిల్లులు చేయడం లేదని చెప్పుతూ దాటవేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఈ కార్మికులకు సింగరేణి సర్కులర్ ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి.బుచ్చమ్మ, ఆర్. లక్ష్మి, చంద్రగిరి లింగయ్య, ఎం.రమ, ఎం.మల్లికార్జున్, సిహెచ్.శంకర్, జి.భవాని, ఎన్.లక్ష్మి, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**సూర్య, హుజూరాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... క్రిస్మస్ ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆనందంగా జరుపుకునే మహత్తర పండుగ అని, ఏసుక్రీస్తు పేదరికంలో జన్మించి ప్రేమ త్యాగం ద్వారా ప్రపంచానికి వెలుగు చూపిన రోజనీ అన్నారు. ఏసుక్రీస్తు మనకు సత్యం, శాంతి, సేవ భావనలు నేర్పాడని అన్నారు. ఈ సందర్భంగా ఆయన కరాటేలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను, సంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలైన విద్యార్థులను, గణిత ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ

**సూర్య, హుజూరాబాద్**



మానకొండూరులో ఫోటోగ్రాఫర్ల జిల్లా స్థాయి క్రీడలల్లో పాల్గొనబోయే హుజురాబాద్ ఫోటోగ్రాఫర్ల క్రీడాకారులకు బుధవారం నాగార్జున డైరీ యాజమాన్యం టీ షర్ట్ లను పంపిణీ చేసింది. ఈ సందర్భంగా నాగార్జున డైరీ డైరెక్టర్ గణేష్ రావు మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాల్లో భాగంగా ఫోటోగ్రాఫర్ల క్రీడాకారులను ప్రోత్సహించడానికి టీ షర్టులను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరీ ఏజీఎం సుధాకర్, గణపతి సీడ్స్ మేనేజర్ రజినీకాంత్, ఫోటోగ్రాఫర్ యూనియన్ అధ్యక్షులు టి. హరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, ఉపాధ్యక్షులు యాకుబ్, సభ్యులు మాడ రవిందర్ రెడ్డి, మురళీ, సుధాకర్, మెహన్, శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడుగా సురేందర్

**సూర్య, సారంగాపూర్**





సారంగాపూర్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడుగా అర్పపల్లి గ్రామ సర్పంచ్ సొల్లు సురేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సారంగాపూర్ సర్పంచ్ ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శిగా ధర్మనాయక్ తండా సర్పంచ్ భూక్యా సంతోష్ నాయక్ ను,ఉపాధ్యక్షుడుగా లక్ష్మీదేవి పల్లి గ్రామ సర్పంచ్ మ్యాకల శేఖర్, రంగంపేట సర్పంచ్ ఎదుల శేఖర్,పోచంపేట గ్రామ సర్పంచ్ రెంటం జగదీష్,కార్య వర్గ సభ్యులుగా పల్లపు మాధవి, కొత్తూరి పుష్పనాథ్,మైనవేణి ప్రమీల, భూక్యా భారతి,గడ్డం గంగారాం లను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ నూతన సర్పంచు ల ఫోరం ను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అభినందించారు.

## సింగరేణి లెవెల్ 3000 మీ సైకిల్ రేస్ పోటీలకు ఎన్నికైన బుగ్గాజీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి లెవెల్ 3000మీ సైకిల్ రేస్ పోటీలకు ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 సేఫ్టీ డిపార్ట్మెంట్ లో జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించే కాంటెవాడ బుగ్గాజీ ఎన్నికయ్యారు. భూపాలపల్లి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఆర్జీ3-భూపాలపల్లి రీజినల్ లెవెల్ అథ్లెటిక్స్ మీట్ పోటీలలో మూడు కిలోమీటర్ల సైకిల్ రేస్ పోటీల్లో కాంటెవాడ బుగ్గాజీ మొదటి స్థానంలో నిలిచి ఈ నెల 30,31న శ్రీరాంపూర్ ఏరియాలో జరిగే సింగరేణి కంపెనీ లెవెల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుగ్గాజి ని పలువురు అభినందించారు.

# చంద్రబాబు నాయుడుపై విష ప్రచారం మానుకోవాలి కేసీఆర్

## - తెలుగుదేశం నియోజకవర్గం మానుక ప్రవీణ్

**సూర్య కోరుట్ల రూరల్**



ఏపీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుపై విష ప్రచారం మానుకోవాలని, రాజకీయ లబ్ధి కోసం ప్రతిసారి టిడిపి జాతీయ అధ్యక్షులు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని తెలుగుదేశం పార్టీ కోరుట్ల ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ మాజీ సీఎం కేసీఆర్ని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు ఏం చేశావో చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉన్న నీవు ప్రతిసారి రాజకీయ లబ్ధి కోసం టిడిపిని విమర్శించడం సరికాదని ప్రవీణ్ కుమార్ తెలిపారు. అలాగే రాష్ట్రంలో ఎన్నో సమస్యలున్న వాటి మీద పోరాటం చేయడం చేతకాదు కానీ ప్రతిసారి టిడిపి పార్టీ మీద అక్కసు వెళ్ళ గక్కడం మానుకొండని,అలాగే తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాదును ఎంతో అభివృద్ధి చేసిన ఘనత టిడిపి గవర్నమెంట్ అని గుర్తు పెట్టుకోవాలని అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో హైదరాబాదుకి శంషాబాద్ విమానాశ్రయం,ఎన్నో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు,ఎన్నో సాఫ్ట్వేర్ స్టాటప్ కంపెనీలు, బిజినెస్ స్కూల్స్ అలాంటివి తెప్పించి హైదరాబాద్ అనే నగరాన్ని ప్రపంచ పటంలో మెచ్చుకోదగ్గ నగరంగా తీర్చిదిద్దిన ఘనత మన చంద్రబాబు నాయుడుదే అని తెలిపారు. అలాగే ఎన్నో లక్షల మందికి ఉపాధి హామీ కల్పించి జన్మభూమి కార్యక్రమం చేపట్టి మహిళలను చైతన్యవంతులను చేసిన ఘనత, బిసి,బడుగు, బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వం అని అది గుర్తుపెట్టుకోవాలని కెసిఆర్పై ప్రవీణ్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. అధికార దాహంతో తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిన వ్యక్తి కెసిఆర్ అని,అలాగే టిడిపి పార్టీ పెట్టిన భిక్షతో ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన విషయం మర్చిపోవద్దని ప్రవీణ్ కుమార్ కేసీఆర్ని కోరినారు. తెలంగాణలో రెండు సంవత్సరాల నుండి ఫామ్ హౌస్కే పరిమితమై మీరు ఇప్పుడు ప్రజలను సెంటిమెంటుతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి తెలంగాణ అభివృద్ధి ప్రదాత అయినా చంద్రబాబు నాయుడు పై అవాకులు చవాకులు మాట్లాడడం తగదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో చాలా చోట్ల ప్రజలు టిడిపిని గెలిపించడంతో జీర్ణించుకోలేకపోతున్నారని ప్రవీణ్ కుమార్ కేసీఆర్ని విమర్శించారు. అలాగే గోదావరి జలాల దోపిడి ఆరోపణలు నిరాధారమని రాష్ట్రం విడిపోయి 12 సంవత్సరాలు అవుతున్న ఇంకా చంద్రబాబును విమర్శించడం దేనికని ప్రశ్నించారు. ఇప్పుడు ఏదైతే కెసిఆర్ గారు తెలంగాణ సెంటిమెంట్ అని చెప్పేసి వాక్యాలు మాట్లాడుతున్నారో అదే విధంగా ప్రభుత్వంలో ఉన్నప్పుడు గానీ ప్రభుత్వంలో లేనప్పుడు గాని మీరు చెప్పిన మాటలు ఒక్కసారి గుర్తుపెట్టుకోండి కెసిఆర్, ఇంటికి ఒక జాబ్ అని చెప్పినవ్ ఇచ్చినవా ఇయ్యలేదు, దళితున్ని ముఖ్యమంత్రి చేస్తాను అని చెప్పినవ్ చేసినవా చేయలేదు, దళితులకు మూడెకరాల భూమి ఇస్తా అని చెప్పినవ్ ఇచ్చినవా ఇవ్వలేదు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాజీ సీఎం కేసీఆర్ గారిని ముక్కుసూటిగా అడుగుతున్న ప్రశ్న ఏమిటంటే మీరు తెలంగాణ ప్రజల కోసం పోరాడాలని అనుకుంటే గజ్వేల్ ఎమ్మెల్యే స్థానంలో,ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నారు,మీరు అసెంబ్లీకి వెళ్లి ప్రభుత్వం ని నిలదీయమని కోరినారు. మీరు అసెంబ్లీకి వెళ్లకుండా ప్రభుత్వాన్ని నిలదీయకుండా పక్క రాష్ట్రంలో ఉన్న మా అధినేతను విమర్శించడం మీకు తగదని,చెప్పిన హామీలు మరిచిపోయి మీరు కృష్ణా జలాల పంపకాల విషయంలో అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో నాడు ముఖ్యమంత్రిగా మీరు కేసీఆర్ గారు 299 టీఎంసీల చాలు అనే ఒప్పందం తెలంగాణకు మరణ శాసనంగా మారిందని ఇకనైనా అభివృద్ధి దాత పేదల సంక్షేమ సన్నిధి ఒక విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబుని విమర్శించడం ఎంత వరకు సమంజసమని ప్రవీణ్ కుమార్ మాజీ సీఎం కేసీఆర్ ని కోరినారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు ఎండి రఫీ ఉద్దీన్, కొక్కుల మహదేవ్, బాదం మోహన్, అభి నదీమ్ శ్రీనివాస్ అలాగే తెలుగు మహిళా నాయకురాలు కనుకుంట్ల దివ్య,జ్యోతి,వాణి, విజయలక్ష్మి, రుచిత, పద్మ, శాంతి, రాణి తదితరులు పాల్గొన్నారు.

## మీర్జంపేట్ సర్పంచ్ దంపతులను సన్మానించిన హిజ్రాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట గ్రామ సర్పంచ్ పోశాల శైలజ–సదానందం గౌడ్‌ను బుధవారం హిజ్రాలు శాలువాలతో సన్మానించి ఆశీర్వదించారు. భగవంతుని ఆశీర్వాదముతో ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హిజ్రాలు శ్రీ వర్ష,వర్షిణి,నాగలక్ష్మి, శైలు,నాయకులు బొడ్డుపెల్లి మల్లేష్, కేక్కర్ల తిరుపతి, ఉయ్యాల శ్రీధర్, చల్ల స్వామి,మూల రమేష్, సిరికొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ

**సూర్య పెగడపల్లి**



మండలంలోని రామభద్రుని పల్లి, ఎల్లాపూర్, లింగాపూర్, లేగలమర్రి గ్రామాల్లో బుధవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెల, మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని 1674 గొర్రెల మేకలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత నట్టల మందులు ఆయా గ్రామాల సర్పంచులు పంపిణీ చేసినట్లు పశు వైద్యాధికారి హేమలత తెలిపారు. ఈ వైద్య శిబిరాలను గొర్రెల మేకల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు కాశ వేని కుమార్, పులి రాజేశం, కాశెట్టి వీరేశం, ఎలకటూరి రవి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 30న జాబ్ మేళా నిర్వహణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్‌లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 30న మంగళవారం రూమ్ నెంబర్ 233 కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ బుధవారం తెలిపారు.అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్ లో ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్ , రిటైల్ ట్రైన్ మొత్తం 100 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్ పోస్టులకు బీ ఫార్మసీ ,ఎం ఫార్మసీ లేదా ఫార్మసీ డిప్లమా చేసినవారు, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైన్ అసోసియేట్ పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18-35 లోపు ఉండాలని, తెలిపారు.ఆసక్తి ఉన్నవారు డిసెంబర్ 30న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని,మరిన్ని వివరాలకు 8985336947, 81212 62441 ఫోన్ నెంబర్‌లో నందు సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని శస్త్ర పబ్లిక్ స్కూల్‌లో బుధవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వేణు మాధవ్, ఉపాధ్యాయులు కేక్ కట్ మిఠాయిలు పంచారు. విద్యార్థులు ఏసుక్రీస్తు జన్మవృత్తాంతాన్ని తెలిపే నాటికలు ప్రదర్శించారు. క్రిస్మస్ గీతాలు ఆలపించారు. విద్యార్థులు వివిధ వేషాధారణల్లో అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముంజాల సంగీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌ను సన్మానించిన రజక సంఘం నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన పల్లె ప్రతిమ పీవీరావు ను బుధవారం రజక సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్‌ను సన్మానించారు. రజక సంఘం నాయకులు శాలువా వేసి బొకే అందించారు. తమ సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పల్లె ప్రతిమ పివిరావు మాట్లాడుతూ దాదాపు ప్రతిసారి ఎలక్షన్స్ వచ్చినప్పుడు నన్ను మీ ఇంటి సోదరిగా చూసుకుంటూ గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రామంలోని సమస్యలన్ని పరిష్కరిస్తూ మీ సామాజిక వర్గాన్ని కూడా ఎటువంటి అవసరం వచ్చిన ముందుండి అవసరాన్ని తీరుస్తానని హామీ ఇచ్చినారు. అదేవిధంగా రజక సంఘం సభ్యులు మీరు ఈ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్న మిమ్మల్ని మూడు దఫాలు ప్రజాప్రతినిధిగా ఎన్నుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగెల్లి సాంబయ్య, మండల ప్రెసిడెంట్ ధర్మల రాజయ్య,రత్నాపూర్ రజక సంఘం ప్రెసిడెంట్ ధర్మల సంజీవ్ కుమార్, సభ్యులు బండి ఆనంద్, సోమరపు కనకయ్య, ధర్మల భూమయ్య, ధర్మల సదయ్య, ధర్మల తిరుపతి, రేగల్ల కుమార్, భూతుకురి శ్రీను, ధర్మల మహేష్, ధర్మల అజయ్ పాల్గొన్నారు.

## గొర్రెలకు నట్టల నివారణ మందు పంపిణీ

**సూర్య,ఎలిగేడు**

ఎలిగేడు మండల రాములపల్లిలో బుధవారం గ్రామ సర్పంచ్ సిద్ధ తిరుపతి ఆధ్వర్యంలో 1250 జీవాలకు (గొర్లు మేకలు) నట్టల నివారణ మందులు తాగిపించినట్లు పశువైద్యాధికారిని ఝాన్సీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 31వరకు అన్ని గ్రామాలలో నటల నివారణ మందులు జీవాలకు వేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతుల ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామవార్డు సభ్యులు, గోపాలమిత్ర సమ్మయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రిలో ముందస్తు క్రిస్మస్ సంబరాలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పండుగ యొక్క ప్రత్యేకత విశిష్టతలు విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు.ప్రేమ, శాంతి, కరుణకు చిహ్నామైన ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ సోదరులు 'క్రిస్మస్' పండుగను అత్యంత వైభవంగా జరుపుకుంటారని అన్నారు. చీకటిని తొలగించి వెలుగును ప్రసాదించేందుకు దైవకుమారుడు భూమిపై అవతరించిన రోజుగా దీనిని పరిగణిస్తారని వివరించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపల్ విజయ్ ప్రియాంక, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## ఉద్యోగ విరమణ పొందనున్న జిఎం దంపతులకు ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**




సెంటినరీ కాలనీ లోని సేవా భవన్ నందు బుధవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణిసుధాకర రావు లను సేవా కార్యదర్శి ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి బి.అరుణ, ఇతర సభ్యులు ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి నాగేశ్వరరావు, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓ రాజేశం, సేవా సభ్యులు మల్లేశ్వరి, సుజాత, రాణి, స్వర్ణలత, సుధ, అశ్విని, ఆస్మాతో పాటు ఇతర సభ్యులు, పాల్గొన్నారు.

## అడ్రియాల జీఎంను మర్యాద పూర్వకంగా కలిసిన సర్పంచ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

అడ్రియాల జీఎం కొలిపాక నాగేశ్వరరావును బుధవారం రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు జీఎం కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. శాలువాతో జీఎమ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం (ఈఅండ్ఏం) యాదయ్య, జెమ్ కో ఇంచార్జ్ నరసింహా రావు,శ్రీధర్, వార్డు సభ్యులు అల్లి రమేష్, పున్నం మని తేజ, బొంగురాల రవి, తన్నీరు ప్రదీప్, బోగే సతీష్, ఇజ్జగిరి సంపత్, కెక్కర్ల మోహన్, కెక్కర్ల అశోక్ పాల్గొన్నారు.



# రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వచ్చేంతవరకు పోరాటం ఆగదు

**సూర్య, సిరిసిల్ల టౌన్**

ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్,రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంయుక్త కార్యాచరణ సమితి రాష్ట్ర పిలుపు మేరకు 2024 మార్చి నుండి ఇప్పటి వరకు ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ జిల్లా రేవా అధ్యక్షులు మల్లారపు పురుషోత్తం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా తెలంగాణ





గవర్నమెంట్ పెన్షనర్స్ జేఏసీ ప్రధాన కార్యదర్శి తులసి సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ 2024 మార్చి నుండి దాదాపు 21 మాసాలు గడిచినా ఉద్యోగ,ఉపాధ్యాయులకు జీపిఎఫ్, జిఐఎస్,లీవ్ ఎన్కాష్మెంట్,కమిటేషన్,గ్రాట్యుటీ ప్రభుత్వం నుండి అందలేదని అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వెంటనే రావలసిన బకాయిలు అందక తెలంగాణ రాష్ట్రంలో వివిధ జిల్లాలో దాదాపు 32 మంది ఉద్యోగస్తులు మానసిక ఆవేదనకు గురై మరణించారని తెలిపారు. ఇట్టి ప్రయోజనాలపై ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన,నిరసన,ధర్నా కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలిపారు. ప్రభుత్వంపై ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిలు చెల్లింపు కొరకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి బుధవారం రోజున అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రేవా అధ్యక్షులు మల్లారపు పురుషోత్తం మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వచ్చేంతవరకు పోరాటం చేస్తామని అవసరమైతే హైదరాబాదులో అమరణ నిరాహార దీక్ష చేపడతామని వారు తెలిపారు. ఇట్టి నిరాహార దీక్ష కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధ్యానపెల్లి పరమేష్,జిల్లా ఉపాధ్యక్షులు వంగ సుధాకర్,జనపాల వెంకటయ్య,కోశాధికారి ధర్మయ్య,సంఘ సభ్యులు ఎస్ఆర్జే వెంకటేశ్వర్లు, ప్రభాకర్,సాన రవీందర్,కుబేర స్వామి,రెహమాన్, రిటైర్డ్ పిజిహెచ్ఎం తిరుపతి,అమీరుద్దీన్, చొప్పదండి రవీందర్,రాఘవేంద్రరావు,గడీల రమేష్,రిటైర్డ్ సిడిపిఓ ఆనందిని,జయశ్రీ పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి జరగాలి

**- మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు**

**సూర్య, కోనరావుపేట**

రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి జరగాలని మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు పేర్కొన్నారు. మాజీ గవర్నర్ శ్రీ సిహెచ్ విద్యాసాగర్ రావు నాగారం గ్రామ పాలకవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో నెలకొన్న మౌలిక వసతుల లోపాలు, రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,... పార్టీల పోకడలను పక్కనపెట్టి



ఐక్యతతో పనిచేస్తేనే గ్రామానికి నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యం, పారదర్శక పాలన లేకపోతే ప్రగతి అసాధ్యమని పేర్కొన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత పాలకవర్గానిదేనని అన్నారు. అనంతరం గ్రామ పాలకవర్గ సభ్యులను సన్మానించి, నాగారం అభివృద్ధికి తనవంతు సహకారం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పాల నాగభూషణం, నాయకులు భాస్కర్ రావు, భూమయ్య, ప్రముఖ న్యాయవాది కీసరి శ్రీనివాస్, గడప రమేష్, శేఖర్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ఉచిత సిలిండర్ ల పంపిణీ

**సూర్య, సిరిసిల్ల టౌన్**



ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద శ్రీ రాజరాజేశ్వర గ్యాస్ ఏజెన్సీ వారి సౌజన్యంతో సిరిసిల్ల పట్టణంలోని 23 వార్డు అంబికనగర్ లో ఉచితంగా సిలిండర్ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కేంద్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు అందించే ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద మంజూరైన సిలిండర్లను 23వ వార్డు అంబిక నగర్ లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అవార్డుకు మంజూరైన 25 సిలిండర్ లను బిజెపి రాష్ట్ర నాయకులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. 23వ వార్డులో అర్హులైన వారందరికీ సిలిండర్లు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకొని ఉచిత సిలిండర్లను పొందాలని అన్నల్ దాస్ వేణు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వార్డ్ అధ్యక్షుడు గడ్డం హరీష్,పాసికంటి సాయి,దూస దయాసాగర్,బొద్దుల బాలు,వార్డు మహిళలు పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకలకు నట్టల మందుల పంపిణీ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో 4వ వార్డులో బుధవారం ప్రభుత్వం చేపట్టిన గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ గొర్రెల, మేకల పెంపకందారుల అధ్యక్షులు బద్దుల రాజ్ కుమార్ యాదవ్, వెటర్నరీ డాక్టర్ రవీందర్ రెడ్డి లు పాల్గొని రైతులకు ఉచిత నట్టల మందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ లు సత్యలక్ష్మి, ఆర్. శ్రీనివాస్, ఆఫీస్ సబార్డినేట్ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

**సూర్య, కరీంనగర్**



స్థానిక 23వ డివిజన్ పరిధిలోని సూర్య నగర్లో, బుధవారం సాయంత్రం జిల్లా గ్రంథాలయ సంస్థ, కరీంనగర్ ఆధ్వర్యంలో కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్తు మల్లేష్ మాట్లాడుతూ, ప్రజల్లో చదువుపై ఆసక్తి పెంపొందించడమే గ్రంథాలయాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి కాలనీలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులు, యువత, ప్రజలకు జ్ఞానవేదికగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు బంగుటపు రాజమౌళి, కొలుపుల మోహన్, రాచమల్ల రవి, శనిగరం నరసయ్య, ఎ. రోజు వెంకటేశ్వర్లు, అమరేందర్ రెడ్డి, శ్రీ గిరి సతీష్, బత్తిని కనకయ్య, కంకణాల అంజిరెడ్డి, జంగిలి ప్రశాంత్ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య**


**సూర్య - పెద్దపల్లి రూరల్**



గ్రామాల్లో పారిశుద్ధ్యంపై నూతన పాలక వర్గాలు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య సూచించారు. పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని బుధవారం సందర్శించారు. కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల కోసం ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా బ్యాంకు ఖాతాలు తెరవాలని తెలిపారు. అనంతరం సెగ్రిగేషన్ షెడ్ ను పరిశీలించారు. తడి, పొడి చెత్తను ఇండ్ల నుండి వేరువేరుగా సేకరించాలని సిబ్బందిని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత, పచ్చదనంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. డిపిఓ వెంట సర్పంచ్ సోమ కుమార్, ఇంఛార్జి ఎంపిఓ శరత్, పంచాయితీ కార్యదర్శి సంతోష్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్ ల నియామకం

**సూర్య, ఇందూర్**



భారత ప్రభుత్వం స్టాండింగ్ కౌన్సిల్ గా నిజామాబాద్ సీనియర్ న్యాయవాది చింతకుంట సాయి రెడ్డి, అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ గా సీనియర్ న్యాయవాదులు బండారి కృష్ణ ఆనంద్, మల్లెపూల జగన్మోహన్ గౌడ్, దయ వార్.నాగేశ్వర్,ఆకుల. సురేష్, పపడిగేల వెంకటేశ్వర్, టి నరసిం హారెడ్డి, రుయాడి.రాజేశ్వర్ లను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వ న్యాయ మంత్రిత్వ శాఖ ద్వారా ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. వీరు నిజామా బాద్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం సంబంధించిన పెండింగ్ లో ఉన్నటువంటి కోర్టు కేసులను పరిష్కరించడంలో ప్రభుత్వం తరపున వాదించడం జరుగుతుంది. వీరు మూడు సంవత్సరాలు లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ పదవిలో కొనసాగుతారని న్యాయ మంత్రిత్వ శాఖ సెక్రెటరీ ఉత్తర్వులు లో పేర్కొన్నారు. నిజామాబాద్ న్యాయవాదులకు ఈ అవకాశం దక్కడం పట్ల న్యాయవాదులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## తెలంగాణ ట్రాన్స్ కో 1535 యూనియన్ వైస్ చైర్మన్ గా ప్రభుదాస్

**సూర్య, వీణవంక**



తెలంగాణ ట్రాన్స్ కో 1535 యూనియన్ వైస్ చైర్మన్ గా ఊట్ల ప్రభుదాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ ట్రాన్స్ కో 1535 యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా మెట్టు జాషువా ఎన్నిక కాగా, మండలంలోని ఎలబాక గ్రామానికి చెందిన ఊట్ల ప్రభుదాస్ వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తన నియామకానికి కృషి చేసిన వ్యవస్థాపక అధ్యక్షులు వజీర్, రాష్ట్ర నాయకులు కల్లపు శ్రీనివాస్, రాష్ట్ర బివి జేఏసీ 1535 అధ్యక్షులు చందర్ సింగ్ లకు ఈ సందర్భంగా ప్రభుదాస్ కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా ఊట్ల ప్రభుదాస్ ప్రస్తుతం రామగుండం సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుదాస్ తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్ కో 1535 యూనియన్ వైస్ చైర్మన్ గా ఎంపిక కావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సర్పంచ్

**సూర్య, వీణవంక**



హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా వలసలు కొనసాగుతున్నాయి. వీణవంక మండలం మల్లన్నపల్లి ఏకగ్రీవ గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన – మధుకర్ రెడ్డి గ్రామ అభివృద్ధి కోసం బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామ అభివృద్ధి కోసం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వారు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ సమక్షంలో వారు పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే నాయకులకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని, మల్లన్నపల్లి గ్రామ అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి, పంజాల సతీష్ గౌడ్, గట్టయ్య, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరంపై దాడి

**-12 లీటర్ల గుడుంబా స్వాధీనం.. కేసు నమోదు**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ లో గుడుంబా స్థావరంపై పోలీసులు దాడి చేసి 12 లీటర్ల గుడుంబా ధ్వంసం చేశారు. ఎస్ఐ ఆధ్వర్యంలో నారాయణపూర్ లోని అనరాసి పోచమ్మ, అనరాసి రామవ్వ ఇళ్లలో పోలీసులు తనిఖీ చేసి, వారి వద్ద నుండి సుమారు 12 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. గుడుంబా అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తాగునీరు ఇవ్వలేని మున్సిపాలిటీకి పాలన చేసే నైతిక హక్కు లేదు

**- బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్**

**సూర్య, సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారాల కోసం భారతీయ జనతా పార్టీ బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం పట్టారు.భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణ పురపాలక సంఘం కార్యాలయం ఎదుట బైటాయించి ధర్నా చేపట్టారు.మున్సిపల్ పరంగా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సరఫరా, శాని టేషన్ విషయంలో మున్సిపల్ అధికారులు చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేప ట్టారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు దుమా ల శ్రీకాంత్ మాట్లాడుతూ సిరిసిల్లలో మంచినీటి సమస్య రోజురోజుకీ తీవ్రమవుతుందని,ఇప్పటికే



పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పంద న కరువైందన్నారు.పన్నులు కట్టే ప్రజలకు కనీ సంగా తాగునీరు ఇవ్వలేని మున్సిపాలిటీకి పాలన చేసే నైతిక హక్కు లేదని అన్నారు.భగీరథ త్రాగు నీటి సరఫరాను అంతరాయం లేకుండా పునరు ద్ధరించాలని,పట్టణంలోని ప్రతి వార్డులో పారిశు ద్ధ్య కార్యక్రమాలు క్రమం తప్పకుండా, సమర్థవం తంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రధా న మురికి కాలువలో చెత్తాచెదారం తొలగించక పోవడంతో నీరు నిలిచి ప్రజలు నానా ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపకుంటే ఉద్య మాన్ని ఉధృతం చేస్తామని దుమాల శ్రీకాంత్ హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో మ్యాన రాంప్రసాద్, మెరుగు శ్రీనివాస్,కొండ నరేష్,మోర శ్రీహరి, పల్లికొండ నరసయ్య,కాంభోజ శ్రీధర్,అంకారపు రాజు,చొప్పదండి శ్రీనివాస్,మోర రవి, కొడం రవి,సూరం వినయ్,సిద్ది దేవరాజు,ఇంజ పురి మురళి కృష్ణ,గాలి శ్రీనివాస్,ఊరగొండ రాజు, కొండ ప్రతాప్,రమేష్,సుంకరి బాలకిషన్, బండా రి వెంకటేశ్వర్లు,జంప రాజు,దేవరాజు, వర్గాల శేఖర్ బాబు,వెలిశాల అభి రామారావు, కనుక య్య, మహిళా నాయకులు వేముల వైశాలి, కమ టం మంజుల,మల్లీశ్వరి,లత,వనిత పాల్గొన్నారు.

## ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల పరిధిలో బుధవారం డాక్టర్ మాధవరావు ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించా రు. గొల్లపల్లి గ్రామంలో మొత్తం 2,850 గొర్రెలు, మేకలకు నట్టల నివా రణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాగోతం కుమార్, గొర్రెల పెంపకందారులు కాసు తిరుపతి, వెంకటయ్య, రైతులు రాంభద్రరావు, కళింగ రావు, సిబ్బంది ఏఎంఈఆర్ ఖాన్, అజహర్‌లు పాల్గొన్నారు.

**- తాడికల్‌లో...**

అదే విధంగా తాడికల్ గ్రామంలో 552 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాడికల్ గ్రామ సర్పంచ్ దుర్గాపు సుజాత, సిబ్బంది సందీప్, సంతోష్,గోపాలమిత్ర సంపత్ పాల్గొన్నారు.

## పూలమ్మ మృతి పట్ల సర్పంచ్ మధుసూదన్ సంతాపం

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన మమిడోజు పూలమ్మ అకాల మరణం చెందడం పట్ల గ్రామ సర్పంచ్ డాక్టర్ కంది కట్ల మధుసూదన్ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆయన, వారిని ఓదార్చి తన వంతు సహాయంగా 5 వేల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పూలమ్మ కుటుం బానికి గ్రామం తరపున, వ్యక్తిగతంగా ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట ఉప సర్పంచ్ బకతట్ల రాజు ఉన్నారు.

## రాములోరిని దర్శించుకున్న శ్రీశ్రీశ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి

**సూర్య, ఇల్లందకుంట**



అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంకు శ్రీశ్రీశ్రీ త్రిదం డి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో శ్రీశ్రీశ్రీ దేవనాథ రామా నుజ జీయర్ స్వామి వారు విచ్చేసినారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకు లు శేషం వంశీధరచార్యులు మడికొండ నవీన్ శర్మ స్వామివారికి పూర్ణకుం భంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహకారి, ఆలయ చైర్మన్ ధర్మకర్తలు సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నుస్తులాపూర్ గ్రామాన్నిఆదర్శంగా తీర్చిదిద్దండి

**- సిపిఐ మాజీ శాసనసభ పక్ష నేత చాడ వెంకటరెడ్డి**

**- నుస్తులాపూర్ సర్పంచ్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే**

**సూర్య, తిమ్మాపూర్**



నుస్తులాపూర్ గ్రామాన్ని సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాసరావు రాష్ట్రంలోనే అన్ని రంగా ల్లో అభి వృద్ధి చేసి ఆద ర్శంగా నిలపాలని సిపిఐ మాజీ శాసనసభ పక్ష నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆకాంక్షించారు. తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాసరావు అత్యధిక మెజార్టీతో ప్రజల మనసును గెలుచుకోవడం అభి నందనీయమని పేర్కొన్నారు.బుధవారం తిమ్మాపూర్ మండలం నుస్తులా పూర్ గ్రామంలో ఇటీవల సర్పంచ్‌గా ఎన్నికై బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాసరావును మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ గతంలో శ్రీనివాసరావు ఉప సర్పంచ్‌గా, సర్పంచ్‌గా, ఎంపిటిసిగా వైస్ ఎంపీపీగా పనిచేసి ప్రజల మెప్పు పొందారని గుర్తు చేశా రు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కష్ట సుఖాల్లో వెన్నంటే ఉండడం శ్రీనివాసరావుకు కలిసి వచ్చిందన్నారు. ఇదే స్ఫూర్తితో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారికి చాడ వెంకటరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ సదాశివ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో నీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**



రాబోవు వేసవి కాలంలో నీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతామని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.బుధవారం వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం గ్రామంలో గల మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రం ప్లాంట్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంద ర్శించారు. ప్రభుత్వ విప్ ప్లాంట్లోని ఫిల్టర్ హౌస్,వాటర్ ప్లాంట్ మోటార్లను పరిశీలించారు. మోటార్ కాలిపోయిన విషయం ప్రభుత్వ దృష్టికి అధికారు లు తీసుకురాగా విప్ ఈఎన్సీ కృపాకర్ మాట్లాడారు. మోటార్లను బాగు చేయాలని అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ అధికారులు నీటి శుద్ధి ప్రక్రియను అంశాల వారీగా విప్‌కు వివరించారు. రాబోయే వేసవిలో నీటి కొరత రాకుండా చూసుకోవాలని వారు అధికారులను ఆదేశించారు.

## యాసంగి సాగుకు...ఎగువమానేరు "నీటి" విడుదల

**- కుడి కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేసిన సర్పంచ్‌లు, అధికారులు**

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు జలాశయం నుండి కుడికా లువ ద్వారా యాసంగి వరి సాగుకు బుధవారం సుమా రు 6వేల ఎకరాల ఆయకట్టు భూములకు ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఇరిగేషన్ అధికారులు సాగునీటిని విడుదల చేశారు. కుడి కాలువ ద్వారా గంభీరావుపేట,ముస్తాబాద్ ఎల్లారెడ్డిపేట మండలాల్లో దాదాపు 6వేల ఎకరాలకు సాగునీరును అధికారులు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ గంభీరావుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ, కొత్తపల్లి సర్పంచ్ బుచెల్లి బాలరాజుగౌడ్ కోలామద్ది సర్పంచ్ దిలీప్ కుమార్, లింగన్నపేట సర్పంచ్ పిట్ల ఎల్లయ్య మల్లారెడ్డిపేట సర్పంచ్ చేకూటి మహేష్ యాదవ్, ఇరిగేషన్ ఈఈ ప్రశాంత్ డిఈ నర్సింగ్, రవికుమార్, ఏఈ లు వంశీ శ్రీకాంత్ వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు-మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ

**- పశువుల ఆరోగ్యంపై పెంపకందారులు అప్రమత్తంగా ఉండాలి**

**- సర్పంచ్ మిర్యాల్కార్ బాలాజీ**

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మిర్యాల్కార్ బాలాజీ ముఖ్య అతిథి గా హాజరై మందుల పంపిణీని పర్యవేక్షించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బాలాజీ మాట్లాడుతూ...పశువుల పెంపకందారులు తమ జీవాల ఆరో గ్యంపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, మందులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశువుల ఆరోగ్యం మెరుగుపడితేనే పెంపకందారుల ఆర్థిక పరిస్థితి బలోపేతం అవు తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెలిశాల శ్రీనివాస్, పశువైద్య సిబ్బంది తిరుపతి రెడ్డి, గ్రామ పశుపెంపకందారులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులు మంజూరు

**సూర్య, కోనరావుపేట**

ధర్మారం నుండి అగ్రహారం వరకు పీఎం గ్రామీణ సడక్ యోజన పథకం కింద గతంలో రూ.3.5 కోట్లతో రోడ్డు నిర్మాణం చేపట్టగా నిధులు సరిపోక రామన్నపేట వరకు మాత్రమే రోడ్డు వేశారు. దీంతో మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు ప్రత్యేక చొరవతో రామన్నపేట నుండి ధర్మారం వరకు మిగిలిపోయిన రోడ్డుకు పీఎం జీవన్ వై కింద మరో రూ.2 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ రామచంద్రం తెలిపారు.గ్రామాల అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగానే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. నిధుల మంజూరుకు కృషి చేసిన కేంద్ర హోమ్ శాఖ సహా య మంత్రి బండి సంజయ్, వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు రొడ్డబోయిన గోపి, మండల అధ్యక్షుడు బాలాజీ, జిల్లా కార్యదర్శి సురేందర్ రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సిరిసిల్ల పట్టణంలో విషాదం

**- సెప్టిక్ ట్యాంక్‌లో పడి ఆరేళ్ల బాలుడు మృతి**

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణం సర్దార్ నగర్‌లో శుక్రవారం విషాదకర ఘటన చోటు చేసుకుంది. ఆడు కుంటూ వెళ్లిన ఆరేళ్ల బాలుడు ఇంటి పక్కనే నిర్మాణంలో ఉన్న సెప్టిక్ ట్యాంక్‌లో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు.మృతుడు మామిడి నికేశ్ (6) కాగా, శివనగర్ ప్రభు త్వ పాఠశాలలో మొదటి తరగతి చదువుతున్నాడు. అతను సర్దార్ నగర్‌కు చెందిన మామిడి శ్రీనివాస్, లావణ్య దంపతుల కుమారుడు.ఇంటి సమీపం లో నిర్మాణంలో ఉన్న సెప్టిక్ ట్యాంక్‌కు తగిన భద్రతా చర్యలు తీసుకోకపో వడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్మాణం చేపట్టిన కుసుమ శ్రీనివాస్ నిర్లక్ష్యం కారణమని వారు పేర్కొన్నారు.ఈ ఘటనతో బాలుడి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. సంఘటనపై స్థానికులు విచారం వ్యక్తం చేశారు.

## ఇసుక రీచ్‌కు అనుమతులు ఇవ్వద్దు

**- కనగర్తిలో ఇసుక ట్రాక్టర్లను అడ్డగించి రైతుల ఆందోళన**

**సూర్య, కోనరావుపేట**

తమ గ్రామంలో ఇసుక రీచ్ కు అనుమతులు ఇవ్వద్దని కోనరావుపేట మండలం కనగర్తి గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం కనగర్తి గ్రామ శివారులోని మూలవాగు నుండి రెవెన్యూ అధికారులు ఇసుక తరలింపు పర్మిషన్ ఇవ్వగా గ్రామస్తులు ట్రాక్టర్లు వాగులోకి వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారు. ఒక కనగర్తి గ్రామంలోని ఇసుక రీచ్ కు 8 గ్రామాల నుండి వందల సంఖ్యలో ట్రాక్టర్లు రావడంతో తమ కులాలకు వెళ్లే దారి పూర్తిగా పాడైతుందని, వాగులోని మంచినీళ్ల బావికి నష్టం జరుగుతుందని, ఇసుక ట్రాక్టర్లు అతివేగంతో నడపడంతో దుమ్మంతా తమ ఇళ్లలోకి చేరుతుందని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో గ్రామ సభ నిర్వహించి తీర్మానం చేసుకున్న తర్వాతనే ఇక్కడ పర్మిషన్ ఇవ్వాలని అంతవరకు ఇక్కడ ఇసుక పర్మిషన్లు ఇవ్వవద్దని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు చేరుకొని రైతులకు సర్ది చెప్పడంతో ఇసుక రవాణా కొనసాగించారు.

